ప్రజాశక్తి
శనివారం 12 జులై 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు





వరద వస్తున్నా చినుకు జాడేది!



మేడికొండూరు మండలంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు, కూలీలు

- ముందుకు సాగని ఖరీఫ్
- సాగర్ జలాశయానికి పెరుగుతున్న నీటి ప్రవాహం
- వారం రోజుల్లో నిండే అవకాశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఖరీఫ్ సాగులో ఈ ఏడాది విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభమైన 40 రోజుల్లో రెండు జిల్లాల్లో చాలినంత వర్షాలు లేవు. దీంతో సాగుపై రైతులు అయోమయంలో ఉన్నారు. వర్షాభావంతో అధికారులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు రూపొందించాలా? లేదా? అనే పరిస్థితిపై గందరగోళంలో ఉన్నారు. సాగర్, పులిచింతల జలాశయాలు నిండి కాల్వలకు పుష్కలంగా నీరు వచ్చి వర్షాలు లేకుండా సాగు ఎలా అని రైతులు తలలు పట్టుకుంటున్నారు. గుంటూరు జిల్లాలో మే నెలలో భారీగా వర్షాలు కురిసినా జూన్‌లో లోటు నెలకొంది. జూన్‌లో మొత్తం 97.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 65.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈనెలలో 164.5 మిల్లీ మీటర్లు వర్షం కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు 5.5 మిల్లీ మీటర్ల వర్షపాతమే నమోదైంది. పల్నాడు జిల్లాలో జూన్‌లో 71.35 మిల్లీ మీటర్లకు గాను 48.3 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదు కాగా ఈనెలలో గత 11 రోజుల్లో 130 మిల్లీమీటర్ల వర్షం పాతం వర్షం కురవాల్సి ఉండగా 15.14 మిల్లీ మీటర్లు నమోదైంది.

మరో వారం రోజుల్లో సాగర్ జలాశయం నిండుతుందన్న వార్తలతో రైతుల్లో ఆందోళన పెరుగుతోంది. వర్షాలు లేకుండా కాల్వల ద్వారా వచ్చే నీటిపై ఆధారపడి సాగు చేయడంపై రైతుల్లో కొంత సందిగ్ధత ఏర్పడింది. తొలకరిలో చాలీచాలని వర్షంతో గత 40 రోజులల్లో వ్యవసాయ పనులు ఆశించిన స్థాయిలో జరగలేదు. కర్నాటక, మహారాష్ట్రలో భారీ వర్షాలతో కృష్ణా పరివాహక ప్రాంతంలోని జలాశయాలన్నీ నిండుకుండలుగా మారాయి. ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, శ్రీశైలం పూర్తిగా నిండాయి. ప్రస్తుతం నాగార్జున సాగర్‌కు ఎగువ నుంచి 1.24 లక్షల క్యూసెక్కుల నుంచి నీరు వస్తోంది. గత మూడు రోజుల్లోనే సాగర్ జలాశయంలో నీటి నిల్వ దాదాపు 10 అడుగుల మేరకు పెరిగింది. సాగర్ గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం ▶ 2లో



సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసనలో పసుపు రైతుల సంఘం నాయకులు, రైతులు

ఏడాదిన్నరైనా పరిహారం ఎక్కడ?

హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి - సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద రైతుల నిరసన

ప్రజాశక్తి - తెనాలి

దుగ్గిరాల కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో రైతులు నష్టపోయి ఏడాదిన్నర కావస్తున్నా ప్రభుత్వం నుంచి పరిహారం అందక పోవడం బాధాకరమని పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద పసుపు రైతులు శుక్రవారం నిరసన చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ సంజనా సిన్హాతో నాయకులు మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం జరిగి 17 నెలలు గడిచిందని, ప్రభుత్వంతో ఒప్పందం జరిగి సంవత్సరం దాటినా రైతులకు న్యాయం జరగలేదని, ఈ పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. సబ్ కలెక్టర్ రూ.20 కోట్ల ఇన్సూరెన్స్ వచ్చిందని చెప్పారని, దాంతో రైతులకు క్వింటాళ్‌కు రూ.3-4 వేలు మాత్రమే దక్కుతుందని అన్నారు. ఇన్సూరెన్స్ డబ్బుతో నిమిత్తం లేకుండా కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యంతో సంబంధం లేకుండా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు గతేడాది జులై 10వ తేదీన విజయవాడ మార్క్‌ఫెడ్ కార్యాలయంలో చెప్పిన ప్రకారం నష్టపోయిన ▶ 2లో

అన్నదాత సుఖీభవ ఫిర్యాదులకు రేపటితో ఆఖరు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో అన్నదాత సుఖీభవ ఫిర్యాదులను పరిష్కరించటానికి ఆదివారం తేదీన ఆఖరు అయినందున రైతులు శని, ఆదివారాల్లో రైతు సేవా కేంద్రాల్లో (ఆర్‌ఎస్‌కె) సంప్రదించి, తమ ఫిర్యాదులు పరిష్కరించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎ.నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. రైతుల ఫిర్యాదులను పరిష్కరించటానికి ఆర్‌ఎస్‌కె సిబ్బందిని శని, ఆదివారం అందుబాటులో ఉండాలని ఆదేశించారు.



గుంటూరు కొనుగోలు కేంద్రంలో పొగాకును పరిశీలిస్తున్న నాయకులు

8లో

రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనాలి

కాకుమాను, గుంటూరులో కేంద్రాలను పరిశీలించిన నాయకులు

హత్యకేసులో భార్య, ప్రియుడికి జీవితఖైదు

-2లో

గుంటూరు ఎస్‌పి బదిలీపై ఉత్కంఠ

ప్రస్తుతానికి కొనసాగింపునకు నిర్ణయం

- 2 లో



కొనుగోలు కేంద్రం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

కొనకుంటే రైతు ఆత్మహత్యలే

- 99 వేల క్వింటాళ్లలో 20 రోజులకు 5 వేల క్వింటాళ్లే కొనుగోలు
- అవసరమైతే కేంద్రాలను పెంచాలి
- పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని స్పైసెస్ పార్క్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం పరిశీలించారు. చిలకలూరిపేట, యడ్లపాడు కొనుగోలు కేంద్రాలు తెరిచి 20 రోజులైనా ఇప్పటికీ 5 వేల క్వింటాళ్లు మాత్రమే కొన్నారని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోనే రైతుల వద్ద 99 వేల క్వింటాళ్ల పొగాకు నిల్వ ఉందని, రోజుకు 300 క్వింటాళ్లు కొంటే మిగిలింది ఎప్పుడు కొంటారనే విషయమై రైతుల్లో ఆవేదన నెలకొందని చెప్పారు. యాప్‌లో నెల రోజుల ▶ 2లో

శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా చేయాలి

అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో నిర్మిస్తున్న శంకర్‌విలాస్ నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా సంబంధించిన శాఖలు సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. నిర్మాణ పనులపై ఆర్అండ్‌బి, జిఎంసి, పోలీస్, విద్యుత్తు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ తన కార్యాలయంలో కమిషనర్ పి.శ్రీనివాసులుతో కలిసి శుక్రవారం సమీక్షించారు. ట్రాఫిక్ మళ్లింపు కోసం గుర్తించిన ప్రత్యామ్నాయ రహదారులు అభివృద్ధి, మరమ్మతు పనులు, ఆక్రమణల తొలగింపు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో మూడు వంతెనలు, కంకరగుంట ఆర్‌యుబి వద్ద వర్షపునీరు నిల్వ ఉండకుండా అవసరమైన మోటర్లు జనరేటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. 24 గంటలూ విధుల్లో ఉండేలా ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని జిఎంసి ▶ 2లో

పారిశుధ్య సర్వేలో జిఎంసికి మొదటి స్థానం

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో నిర్వహించిన ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవిఆర్‌ఎస్) పారిశుధ్య సర్వేలో గుంటూరు నగరపాలక సంస్థ రాష్ట్ర స్థాయిలో తొలి స్థానంలో నిలవడం అభినందయనీయమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐవిఆర్‌ఎస్ బృందం పారిశుధ్య పనులకు సంబంధించి చేపట్టిన ప్రజాభిప్రాయ సర్వేలో జిఎంసి 67 శాతంతో ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ప్రజారోగ్య కార్మికులు ప్రతిరోజూ ఇంటి నుండి చెత్త సేకరిస్తున్నారా, మీ ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోగా తొలగిస్తున్నారా..? లేదా..? డ్రైన్లను శుభ్రం చేస్తున్నారా...? తదితర అంశాలపై ఐవిఆర్‌ఎస్ బృందం సర్వే చేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో గుంటూరు నగరానికి మంచి పేరు తెచ్చిన ప్రజారోగ్య కార్మికులు, అధికారులను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ఏడాదిన్నరైనా పరిహారం ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

పసుపు రైతులందరికీ క్వింటాళ్‌కు రూ.7 వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో పసుపు ధరతో పోల్చితే ప్రభుత్వం అంగీకారం తెలిపిన రూ.7 వేలు కూడా నష్టమేనని, అయినా రైతులు అంగీకరించారని చెప్పారు. అగ్ని బాధిత పసుపు రైతుల సంఘం కన్వీనర్‌ వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ రైతులు తీవ్రమైన ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, అప్పుల వారి ఒత్తిడి పెరిగిపోతోందని, వ్యవసాయం చేసేందుకు చేతులు డబ్బుల్లేని దుస్థితి నెలకొందని అన్నారు. 14 రోజుల క్రితం మంత్రి నారా లోకేష్‌తో సమావేశం జరిగిందని, వ్యవసాయ మంత్రి అచ్చెంనాయుడుకు ఆ బాధ్యత అప్పగించారని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పసుపు రైతుల సంఘం నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కొనకుంటే రైతు ఆత్మహత్యలే

(మొదటి పేజీ తరువాయి)

క్రితం బుక్‌ చేసుకున్న రైతులకు కూడా ఇప్పటివరకు కొనుగోలు షెడ్యూల్‌ రాలేదన్నారు. కొనుగోళ్లలో జాప్యం, నిర్ణీత పరిమితికి మించి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించాలని, అవసరమైతే కొనుగోలు కేంద్రాలను పెంచాలని, అందుబాటులో ఉన్న గోడౌన్లను ఉపయోగించుకొని రైతుల వద్ద ఉన్న నిల్వలను తక్షణమే కొనుగోలు చేయాలని కోరారు. సకాలంలో కూలీలు దొరకక పొగాకు పండుటాకుగా మారిందని, దీన్ని రూ.2 వేలకు కూడా బయట అడగడం లేదని, ఈ విషయంలోనూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ.4 వేలకు కొనాలని, లేకుంటే రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, మార్క్‌ఫెడ్‌ ఇన్‌ఛార్జి ఎమ్‌డీ ఢిల్లీరావు దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే సిఎంను కలిసి రైతుల సమస్యలను వివరిస్తానని చెప్పారు. చివరి ఆకు వరకు పొగాకును కొనుగోలు చేయాలనిఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

శంకర్‌ విలాస్‌ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు సూచించారు. ట్రాఫిక్‌ మళ్లించే ప్రత్యామ్నాయ మార్గాల్లో రహదారుల విద్యాసంస్థల బస్సులన్ని కంకరగుంట బ్రిడ్జి మీద నుంచే ప్రయాణించాల్సి ఉన్నందున విద్యాసంస్థల నిర్వాహకులతో రవాణాశాఖ, విద్యాశాఖ అధికారులు సమావేశం నిర్వహించి అవకాశం ఉన్నంతవరకు అందరూ ఒకే సమయంలో కాకుండా గంట, అరగంట వ్యత్యాసంతో విద్యాసంస్థలు ప్రారంభం, ముగిసే సమయాలు వేళలు ఉండేలా చూడాలన్నారు. ఆర్‌ఓబి విస్తరణకు సంబంధించిన ప్రాంతాల్లోని భవనాల తొలగింపు పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ శ్రీనివాసమూర్తి, జిఎంసి ఎస్‌ఇ శివ నాగమల్లేశ్వరరావు, సిటీ ప్లానర్‌ రాంబాబు, ట్రాఫిక్‌ సిఐ సింగయ్య పాల్గొన్నారు.

రూ.33 లక్షల సిఎం సహాయనిధి పంపిణీ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

సిఎం సహాయనిధిగా 30 మందికి మంజూరైన రూ.32,45,601 చెక్కులను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్‌ అహ్మద్‌ శుక్రవారం తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జులై నెలలో ఎల్‌ఓసీల ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి రూ.70,84,174 మంజూరు చేశామని తెలిపారు.

కుంచనపల్లి, వడ్డేశ్వరం గ్రామాల్లో నేడు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్‌ : కొత్త విద్యుత్తు లైన్లు పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కుంచనపల్లి, వడ్డేశ్వరం గ్రామాల్లో విద్యుత్‌ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ప్రజలకు తమకు సహకరించాలని డిఇ జి.సురేష్‌బాబు కోరారు.

గుంటూరు ఎస్‌పి బదిలీపై ఉత్కంఠ

ప్రస్తుతానికి కొనసాగింపునకు నిర్ణయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్‌ బదిలీ అవుతారని కొన్ని రోజులుగా వస్తున్న వార్తలపై ప్రభుత్వ వర్గాల్లో సందిగ్ధత ఏర్పడింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించి కొంత మంది వైసిపి నాయకులను కట్టడి చేయలేకపోయారనే అసంతృప్తి ఎస్పీపై కొన్ని నెలలుగా ఉంది. తాజాగా మాజీ సిఎం వైఎస్‌ జగన్‌ గత నెల 18న సత్తెనపల్లి పర్యటన వివాదస్పదమైంది. గుంటూరులోని ఏటూకూరు వద్ద జగన్‌ కారు కింద పండి సింగయ్య అనే కార్యకర్త మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వీడియో 20వ తేదీన వెలుగుచూసింది. సింగయ్య మృతిపై 18వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకే ఎస్‌పి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్‌ కాన్వాయ్‌లోని మరొక వాహనం ఢీకొని సింగయ్య మృతి చెందినట్టు సంబంధిత వాహనం నంబరు సహా ప్రకటించారు. అయితే రెండు రోజుల వ్యవధిలో జగన్‌ కారు కింద సింగయ్య పడి తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో మృతి చెందినట్టు వీడియో బహిర్గతం కావడంతో ఎస్‌పి సతీష్‌కుమార్‌ ఇరకాటంలో పడ్డారు. ఈ అంశంపై మీడియా ప్రశ్నించగా మొదటి రోజు తనకున్న సమాచారం ఆధారంగా మరొక వాహనం ఢీకొందని చెప్పానన్నారు. అయితే ఎస్‌పి వ్యవహార శైలిని పలువురు ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దలు తీవ్రంగా పరిగణించారు. దీంతో ఆయన బదిలీ జరుగుతుందని ప్రచారం మరింత పెరిగింది. గతంలో వైసిపి నాయకులు బోరుగడ్డ అనిల్‌, గోరంట్ల మాధవ్‌, నందిగం సురేష్‌ అరెస్టు సందర్భంగా వారు పోలీసులతో వ్యవహరించిన తీరు వివాదస్పదం కాగా పలువురు అధికారులు, సిబ్బంది సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ ఘటనల్లో కూడా ఎస్‌పి తీరు వివాదస్పదమైంది. అయితే వైసిపి నాయకులు ఇప్పటి వరకు ఎస్‌పిపై విమర్శలు చేయలేదు. టిడిపి అనుకూల మీడియా వర్గాల్లోనే ఆయనపై విమర్శలు వెలువెత్తాయి.

అయితే ఎస్‌పిపై ఇప్పటి వరకు ఎటువంటి అవినీతి ఆరోపణలు రాలేదు. అవినీతికి దూరంగా ఉంటున్న ఈయన్ను కొంత కాలం కొనసాగించాలని టిడిపి కూటమిలోని కొంత మంది సీనియర్లు సూచించినట్టు తెలిసింది. పూర్తి స్థాయిలో ఆయన విధులకే పరిమితం కావడం, అప్పటికప్పుడు వచ్చే రాజకీయ వివాదాలు తప్ప శాంతిభద్రతల నిర్వహణను సమర్ధవంతంగా చేస్తున్నప్పుడు బదిలీ చేయడం తగదని ఉన్నతాధికారులు ఆయన బదిలీని వాయిదా వేశారని కూడా ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువ జిల్లాల ఎస్‌పిల బదిలీ జరిగితే తప్ప ప్రత్యేకంగా జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్‌ బదిలీ ఒక్కటే ఉండే అవకాశం లేదంటున్నారు.

హత్యకేసులో భార్య, ప్రియుడికి జీవితఖైదు

ప్రజాశక్తి - నరసరావుపేట

హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు విధిస్తూ నరసరావుపేట 13వ అదనపు కోర్టు జడ్జి ఎన్.సత్యశ్రీ శుక్రవారం తీర్పునిచ్చారు. పల్నాడు జిల్లా వినుకొండ పట్టణానికి చెందిన గిరికుమార్‌ లారీ డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. స్వాతిని రెండో వివాహం చేసుకోగా ఆమెకు మారుతిబాబు అనే మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందనే విషయమై దంపతులిద్దరికీ తరచూ గొడవలు అవుతున్నాయి. తమ సంబంధానికి గిరికుమార్‌ను అడ్డుగా భావించిన స్వాతి, మారుతిబాబు ఇద్దరూ అతన్ని చంపాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో 2023 నవంబర్‌ 2న మద్యం సేవించి నిద్రిస్తున్న గిరికుమార్‌ను స్వాతి, మారుతిబాబు కలిసి మెడకు తాడు బిగిచి హతమర్చారు. సాధారణ మరణంగా చిత్రిద్దామని వారు భావించినా మృతుని తండ్రి రాబర్ట్‌కు అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కోడలే ఈ పని చేసి ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీనిపై వినుకొండ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు పర్యవేక్షణలో వినుకొండ పట్టణ సిఐ శోభన్‌బాబు ఆధ్వర్యంలో దర్యాప్తును పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్‌ తరుపున అడిషనల్‌ పబ్లిక్‌ ప్రాసిక్యూటర్‌ దేసిరెడ్డి మల్లారెడ్డి వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో ముద్దాయిలిద్దరికీ జీవిత ఖైదుతోపాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. కేసు దర్యాప్తు, సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో కృషి చేసిన పోలీసులు, సిబ్బందిని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అభినందించారు.

వరద వస్తున్నా చినుకు జాడేది!

(మొదటి పేజీ తరువాయి)

590 అడుగులు కాగా శుక్రవారం సాయంత్రంకు నీటి మట్టం 545.30 అడుగుల వద్ద కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి 1,77,873 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తుండగా సాగర్‌ జలాశయానికి 1,24,800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. సాగర్‌ నీటి గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా ప్రస్తుతం 200 టిఎంసిల నీటి నిల్వ ఉంది. ఇదే రీతిలో ఎగువ నుంచి ప్రవాహం కొనసాగితే వారం రోజుల్లో సాగర్‌ పూర్తిగా నిండే అవకాశంఉంది. గతేడాది ఆగస్టు చివరిలో సాగర్‌ జలాశయం నిండి గేట్లు ఎత్తగా ఈ ఏడాది జులై మొదటివారంలోనే భారీ ప్రవాహం వస్తుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. సాగర్‌ నుంచి ఎడమ కాల్వకు 4244 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. గుంటూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాలకు నామమాత్రంగా మరో వెయ్యి క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

మరో 10 రోజుల్లో వరద సమస్య వస్తే ఏం చేయాలన్న అంశంపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. గత 40 రోజుల్లో గుంటూరు జిల్లాలో మూడు శాతం, పల్నాడు జిల్లాల్లో కేవలం నాలుగు శాతం విస్తీర్ణంలోనే పంటలను సాగు చేసినట్టు అధికార వర్గాలు తెలిపాయి. గుంటూరు జిల్లాలో మొత్తం 2.50 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఉండగా 7 వేల ఎకరాల్లోనే వరి, వెయ్యి ఎకరాల్లో పత్తి, మరో 300 ఎకరాల్లో ఇతర పంటలు వేశారు. పల్నాడు జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా కాగా అన్ని పంటలు కలిపి ఈ ఏడాది ఇప్పటి వరకు 15 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. కృష్ణా డెల్టాలో 1.53 లక్షల ఎకరాలకు గాను కేవలం 7 వేల ఎకరాల్లోనే వెదపద్ధతిలో సాగు జరిగింది. పల్నాడు జిల్లాలో వరి సాగు ప్రారంభం కాలేదు. నారు పోయలేదు. పల్నాడులో లక్ష ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా ఉండగా ఈ ఏడాది రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.

మాచర్ల నుండి కర్నూలుకు బస్సును నడపండి

ప్రజాశక్తి - మాచర్ల : మాచర్ల నుండి కర్నూలుకు బస్సు ఏర్పాటు చేయాలని పలు ప్రాంతాలకు చెందిన పలువురు ప్రయాణికులు డిపో మేనేజర్‌ పిచ్చయ్యకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఆర్టిసి బస్‌ డిపోలో శుక్రవారం ఉదయం నిర్వహించిన డయల్‌ యువర్‌ డిఎం కార్యక్రమానికి 33 మంది ఫిర్యాదు చేశారు. అందరూ మాచర్ల నుండి కర్నూలుకి బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో మాచర్ల నుండి కర్నూలుకి బస్సు సౌకర్యం ఉందని ఇటీవల కాలంలో సదర్‌ సర్వీసును రద్దు చేశారని వివరించారు. రద్దు చేసిన మాచర్ల-కర్నూలు బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించాలని డిపో మేనేజర్‌ పిచ్చయ్యకి విన్నవిం చారు డిపో మేనేజర్‌ పిచ్చయ్య వారితో మాట్లాడుతూ ఉన్నతాధికారులకు ఈ అంశాన్ని నివేదిస్తానని వివరించారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - వినుకొండ : బొల్లాపల్లి మండలం ప్రేమించర్ల గ్రామం వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సు ప్రమాదం తప్పిది. వినుకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు స్టీరింగ్‌ రాడ్‌ ఊడిపోవడంతో అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకువెల్లింది. అయితే బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడడంతో అధికారులు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వినుకొండ నుంచి వెళ్తున్న ఆర్టీసీ బస్సు రేమిడిచర్ల వద్దకు చేరుకోగానే స్టీరింగ్‌ రోడ్డు విడిపోయింది. దీంతో బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు వెళ్లిపోయింది. డ్రైవర్‌ చాకచక్యంగా రోడ్డు పక్కకు తీయటం, ఆ సమయంలో అక్కడ చెట్లు, పెద్ద గోతులు లేకపోవడం ప్రమాదం తప్పింది.

ఆటో ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల : స్థానిక చెన్నకేశవ నగర్‌కు చెందిన మహిళ బాణావత్‌ సామ్రాజ్యం బాణావత్‌ సామ్రాజ్యం ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడినట్లు తెలిసినది. డ్వాక్రా సభ్యురాలైన ఆమె ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి మైక్రో క్రెడిట్‌ ప్లాన్‌ సర్వేకు బయోమెట్రిక్‌ వేసి వెళ్తుండగా చెన్నకేశవ నగర్‌ సమీపంలో ఆటో ఢీకొట్టింది. ఆ సమయంలో ఆటో యజమాని కుమారుడు నేర్చుకుంటున్నట్లు తెలిసింది. తీవ్రంగా గాయపడి చెవి నుండి రక్తం వస్తుండగా ఆమెను తెనాలి ప్రైవేట్‌ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు ఆటో యజమాని వైద్య ఖర్చులు భరాయిస్తామని చెప్పినా ఇప్పుడు మొహం చాటేసినట్లు స్థానికులు తెలిపారు.

అభివృద్ధి పనుల్లో పురోగతి లేదు

ప్రజాశక్తి - గుంటూరు

టెండర్‌ ఆమోదం పొందినా అభివృద్ధి పనులు క్షేత్ర స్థాయిలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని, పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లు, పర్యవేక్షణ అధికారులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్‌ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్‌ చాంబర్‌లో ఇంజినీరింగ్‌ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్‌ మాట్లాడుతూ ఆమోదం పొందిన టెండర్లకు వర్క్‌ ఆర్డర్లు ఇచ్చి, క్షేత్రస్థాయిలో చేయించటంలో ఇంజినీరింగ్‌ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. ప్రాధాన్యత ఉన్న పనుల్లో సైతం తీవ్ర నిర్లక్ష్యంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువు మేరకు నాణ్యతా ప్రమణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. డ్రెయిన్లలో పూడికతీత పనులు, డ్రెయిన్లపై ఆక్రమణల తొలగింపు అంశాలపై సమీక్షించారు. సమావేశంలో ఎస్‌ఈ నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్‌ సిహెచ్.శ్రీనివాస్‌, ఈఈ కోటేశ్వరరావు, ఏడిహెచ్‌ శాంతి, మేనేజర్‌ బాలాజీ బాష, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్‌ బకాయిలు విడుదల చేయాలని ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్‌ బకాయిలు రూ.6400 కోట్లు విడుదల చేయాలని, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న జిఒ 77 రద్దు చేయాలని, డిగ్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్‌ విడుదల చేయాలని తదితర డిమాండ్లపై ఏఐఎస్‌ఎఫ్‌ ఆధ్వర్యంలో గుంటూరులో కలెక్టరేట్‌ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఏఐఎస్‌ఎఫ్‌ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్.మస్తాన్‌షరీఫ్‌ మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని, జగన్మోహన్‌ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తుందని, పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్‌ డబ్బులు ప్రభుత్వం వచ్చిన రెండు నెలల లోపే విద్యార్థులకు ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చిన విద్యా శాఖ మంత్రి, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినా ఫీజు రియంబర్స్మెంట్‌ బకాయిలు ఎందుకు జమ చేయలేదని ప్రశ్నించారు. బడ్జెట్‌లో ప్రకటించిన రియంబర్స్‌మెంట్‌ డబ్బులు ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ధర్నాలో రాష్ట్ర గర్ల్స్‌ కన్వీనర్‌ బాల నవ్యశ్రీ, జిల్లా కార్యదర్శి యశ్వంత్‌ రఘువీర్‌, జిల్లా అధ్యక్షులు శివ, సహాయ కార్యదర్శి అమర్నాథ్‌, నగర కార్యదర్శి తదితరులు పాల్గన్నారు. ధర్నా అనంతరం డిఆర్‌ఓకు వినతిపత్రం అందచేశారు.

గుండెపోటుతో లారీలోనే డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - నాదెండ్ల : అనారోగ్య సమస్య తీవ్రం కావడంతో తాను పనిచేస్తున్న పనిచేస్తున్న ట్రాలీలోనే డ్రైవర్ తుది శ్వాస విడిచిన సంఘటన మండలంలోని గణపవరం గ్రామంలో చోటుచేసుకుంది. నాదెండ్ల ఎస్సై జి. పుల్లారావు తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీ ఆర్ జిల్లా తిరువూరు మండలం, వావి రాల గ్రామానికి చెందిన దం తాల వీర భద్రయ్య (60), చిలకలూరి పేట లో ట్రాలీకి డ్రైవర్గా పని చేస్తున్నాడు. గురువారం వావిరాల గ్రామం నుండి చిలకలూరిపేట వచ్చి ట్రాలీని తీసు కొని నరసరావుపేటలోమిషన్ ఎక్కించుకొని గణపవరంలో మిల్లులో మిషన్ దించేందుకు శుక్రవారం వచ్చాడు. కూలీలు లేకపోవ డంతో ట్రాలీని మిల్లులోనే పెట్టి ఓనర్‌కు ఫోన్‌చేసి తనకు ఆరోగ్యం బాగాలేదని తెలప డంతో ఓనర్ టాబ్లెట్లు వేసుకోమని చెప్పారు. వీరభద్రయ్య బయటికి వెళ్లి గ్యాస్ ట్రబుల్ టాబ్లెట్లు తెచ్చుకొని వేసుకుని ట్రాలీలో పనుకున్నాడు. మధ్యాహ్నం ట్రాలీ ఓనర్ ఫోన్ చేస్తే ఫోన్ ఎత్త లేదు వచ్చి చూడగా ట్రాలీలో మృతి చెంది కనిపించాడు. వీరభద్రయ్య కుమారుడు నవీన్ ఫిర్యా దు మేరకు విచారించి మృతదేహాన్ని వావిలాకు తరలించామని ఎస్ఐ పుల్లారావు తెలిపారు.

మహారాజశ్రీ చిలకలూరిపేటజూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.3/2025,
ఓ.యస్.నెం.82/2016

జరుగుమల్లి వీరయ్య ఉరఫ్ యోసోబ్
..... వాది / డిక్రీ హోల్డర్

ఎదిరి

1. చంద్ర రత్తమ్మ (మరణించినారు)
2. చంద్ర ప్రేమకుమార్
3. చంద్ర సువార్తమ్మ
4. చంద్ర థామస్ (మరణించినారు)
5. చంద్ర నిర్మల
6. పెరికల వినీత
7. చంద్ర కార్తీక
8. చంద్ర స్వరూప

(ఇందు 5 నుండి 8 వరకు గల ప్రతివాదులు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ఐ.ఎ. నెం. 437/2021 తేది : 8-5-2023న చేర్పించినారు)
.... ప్రతివాదులు/జె.డి.ఆర్స్

టు :
ప్రతివాది నెం.8 / జె.డి.ఆర్.నెం.8
చంద్ర స్వరూప, తండ్రి (లేటు) థామస్
2వ లైను, అంకమ్మనగర్, గుంటూరు.

పై నెంబరు దావా ఓ.యస్.నెం.82/2016, ఇ.పి.నెం.3/2025 మీరు 8వ ప్రతివాది అయివున్నారు. మీరు దావా సమన్లు తీసుకోనందున మీకు దావా సమన్లు అమలు నిమిత్తమై ఈ పేపరు ప్రకటన ద్వారా శ్రీ కోర్టువారు తెలియజేయు ఉత్తర్వులు వేయడమైనది. పై నెంబరు దావా ఓ.యస్.నెం.82/2016, ఇ.పి. నెం. 3/2025 ది.25-07-2025 వాయిదా అయి వున్నది. కావున వాయిదా రోజు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ ఉదయం గం. 10-30 ని॥ లకు మీరు శ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు వున్న యెడల తెలుపు కోవలసినదిగా లేని యెడల మీ పరోక్షమందు చట్ట ప్రకారము తీర్మానము చేయబడును. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

స్థలం : చిలకలూరిపేట
తేది : 11-07-2025

ఇట్లు
యం. రత్నరాజు, బి.ఎ., బి.ఎల్.,
ఎన్. కృష్ణ సాయి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
వాది తరఫున న్యాయవాదులు,చిలకలూరిపేట.

Suit Summons
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: SATTENAPALLI
OS No:80/2024

Between:
Union Bank Of India,Amaravathi Branch, Amaravathi Rep. By its Branch Manager
……Plaintiff
And
M/S.Venkat Enterprises Rep. By Its Proprietor Damarla Subbaiah
….. Defendant

To,
M/S.Venkat Enterprises Rep. By Its Proprietor Damarla Subbaiah
S/o Jaggaiah, # 4-2-95, 4th Line, Sambasiva pet, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 17-07-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:17-07-2025

ఎం.సుబ్బారావు,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: **93939 37176.**

దావా సమను
మహారాజశ్రీమార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 33/2015

షేక్ ఖాశింపీరా .... వాది
వర్సెస్
షేక్ ఖాదర్‌సాహెబ్ చనిపోయినందున వారసులు
షేక్ ఖాజా మహమ్మద్ షరీఫ్ వగైరాలు
.... ప్రతివాదులు

టు,
6వ ప్రతివాది: షేక్ ముంతాజ్ బేగం
అలియాస్ ఖాజాబీ, భర్త: మునీర్ మౌలాలి,
వయసు: సుమారు 59 సం॥లు, ముస్లిం,
గృహిణి, నివాసం: డోర్ నెం: 7-169/72 సి,
శ్రీనివాసరావు తోట, 7వ లైన్,
గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ వగైరా ప్రతివాదుల పైన మీ జాయింట్ కుటుంబ ఆస్తి బాగ పంపకముల నిమిత్తం పై కోర్టులో ఈ దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీవు అనగా 6వ ప్రతివాదికి పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు దావా సమన్లు జారీ చేసిననూ నీవు తీసుకొనక ఉద్ధేశపూర్వకంగా కాలాయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ చేయడమైనది. ఆ ప్రకారం నీవు 23-07-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల పై కోర్టు వారు సదరు దావా నీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలపడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 23-07-2025

ఇమ్మడిశెట్టి నాగేశ్వరరావు,
వాది పరం అడ్వకేట్,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

అనుమానాస్పద స్థితితో రౌడీషీటర్ మృతి
పోలీసులపై ఆరోపణలు చేస్తున్న కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ఓ రౌడీషీటర్ అనుమానాస్పద మృతి కలకలం రేపింది. సేకరించిన వివరాల ప్రకారం స్థానిక ఐతానగర్ కు చెందిన మాతంగి భరత్ (29) రౌడీ షీటర్. గతంలో అతనిపై కొన్ని కేసులు ఉన్నాయి. ఇటీవల బెయిల్ పై విడుదలయ్యాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఇంటి సమీపంలోని బడ్డీ కొట్టు వద్ద భరత్ వేచి ఉండగా ముగ్గురు వ్యక్తులు వచ్చారని, వారిలో ఒకరు యూనిఫామ్‌లో ఉండగా ఇరువురు వ్యక్తులు సివిల్ డ్రస్సులో ఉన్నారని, వారిని చూసి భరత్ పరిగెత్తాడని అతని సోదరుడు తెలిపాడు. శుక్రవారం ఉదయానికి చెరువులో శవమై కనిపించాడని, పోలీసులే చంపేసినట్లు సోదరుడు, మృతుని తల్లి ఆరోపించారు. 2021లో ఓ కేసులో పోలీసులు భరత్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించగా రోజంతా ఇదే చెరువులోనే ఉండి పోలీసులకు దొరకలేదు. భరత్‌కు ఈత వచ్చని మునిగిపోయి చనిపోయే పరిస్థితి లేదన్నారు. ఇదిలా ఉంటే గత ఏడాది నవంబర్లో భరత్‌పై ఫోక్సో కేసు నమోదయింది. ఆ విషయంలో కోర్టుకి భరత్ గైర్హాజర్ కావడంతో ఫోక్సో కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసిన నేపథ్యంలో అతన్ని పట్టుకునేందుకు త్రీ టౌన్ పోలీసులు వెళ్లినట్లు సమాచారం. భరత్‌పై వివిధ పోలీస్ స్టేషన్లలో13కు పైగా కేసులు ఉన్నట్లు తెలిసింది. టూ టౌన్ పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి, మృత దేహాన్ని వెలికితీయించి పోస్టుమార్టం కోసం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

పల్నాడు జిల్లా, శావల్యాపురం మండలం, వేల్పూరు గ్రామానికి చెందిన కుందుర్తి రాధాకృష్ణ S/o రామకోటయ్య అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా మొహమ్మద్ రిజ్వాన్ ముహిముద్దిన్ వద్ద కొనుగోలు చేసి నా భార్య చందలూరి వాణిశ్రీ పేరిట ది.19-06-2014న పెదకాకాని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పొందిన (డాక్యుమెంట్ నెం: 5028/2014 రుగా) విక్రయ దస్తావేజు, సంబందించిన లింకు డాక్యుమెంట్ (నెం:432/1997రుగల)లతో ద్విచక్ర వాహనంపై ది.7-7-2025న నూజెండ్ల వెళుతుండగా మార్గంమధ్యలో ఎక్కడో పడిపోయి నది. ఎంత వెదికినను దొరకలేదు.ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రెస్ లో సంప్రదించ గలరు. ఎవరికి తనఖా పెట్టియుండలేదు. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి వాటిని దుర్వినియోగ పరిస్తే చట్టపరంగా నేను తీసుకొను చర్యలు బాధ్యులగుదురు.

IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: SECUNDERABAD
O.S.NO 21 OF 2021

BETWEEN:
Smt. Deepa Parikh ...PLAINTIFF
AND
Mr. Sourav Mukherjee and others
...DEFENDANTS

To
ICSM - Institute of Cleaning Sciences and Management, Registered office address: 2- 39-26/2, Gandhi Nagar, Near Veterinary Hospital, Tenali - 522201, Andhra Pradesh, India. Defendant no 5
DEFENDANTS

Please take notice that the aforesaid suit is filed seeking for Recovery of money as against the Defendants no 1 to 5. The said case is posted to 7-08-2025 for your appearance either personally or through an advocate at 10:30 A.M in the above-mentioned court for placing objections, claim etc. in writing. In default of your appearance further steps will follow in accordance with law.

BY ORDER OF COURT
Nagesh.G
Counsel for Plaintiff
I Junior Civil Judge ,City Civil Court at Secunderabad

यूनियन बैंक ऑफ इंडिया — यूनियन बैंक ऑफ़ इंडिया / भारत सरकार का उपक्रम — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: ఋణగ్రహీత/దరఖాస్తుదారు: మెస్సర్స్ మహేష్ యాక్సెంచర్,** ఫ్లాట్ నెం. ఎఫ్ 4బి, నాల్గవ అంతస్తు, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, సీతారాం నగర్, వార్డు నెం. 22, గుంటూరు-522001. **ఋణగ్రహీత/హామీదారు: శ్రీ తోట మహేష్ బాబు, తండ్రి: లేట్ సుబ్బారావు,** ఫ్లాట్ నెం. ఎఫ్ 4బి, నాల్గవ అంతస్తు, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, సీతారాం నగర్, వార్డు నెం. 22, గుంటూరు-522001. **ఋణగ్రహీత/హామీదారు: శ్రీ మండా ప్రసాద్,** తండ్రి: వెంకటేశ్వరరావు, 8-110, గౌడపాలెం, పెదకాకాని, గుంటూరు-522001. **ఋణగ్రహీత/హామీదారు: శ్రీమతి నోరి భవాని,** భర్త: కృష్ణమోహన్, హెచ్.నెం. 5-37-173, 1వ అంతస్తు, 4/11 బ్రాడీపేట, గుంటూరు-522002. **ఋణగ్రహీత/హామీదారు: కుమారి మద్ది సునీత,** 20-17-83, సంగడిగుంట, 5వ లైన్, గుంటూరు-522004. **ఋణగ్రహీత/హామీదారు: శ్రీమతి తోట పద్మావతి,** భర్త: లేట్ సుబ్బారావు, ఫ్లాట్ నెం. ఎఫ్ 4బి, నాల్గవ అంతస్తు, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, సీతారాం నగర్, వార్డు నెం. 22, గుంటూరు-522001. **తనఖాదారు: శ్రీ మండా ప్రసాద్,** తండ్రి: వెంకటేశ్వరరావు, 8-110, గౌడపాలెం, పెదకాకాని, గుంటూరు-522509 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 31.12.2024 నాటికి రూ.2,61,51,265.75** (అక్షరాలా రెండు కోట్ల అరవై ఒక్క లక్షల యాభై ఒక్క వేల రెండు వందల అరవై ఐదు రూపాయల డెబ్భై ఐదు పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 21.01.2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 10-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 31.12.2024 నాటికి రూ.2,61,51,265.75** (అక్షరాలా రెండు కోట్ల అరవై ఒక్క లక్షల యాభై ఒక్క వేల రెండు వందల అరవై ఐదు రూపాయల డెబ్భై ఐదు పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు గ్రామం, విజయవాడ నుండి గుంటూరు ఎన్‌హెచ్-5 బై-పాస్ రోడ్డు ప్రక్కన ఉన్న డి. నెం. 934/1 లో గల 1452 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస ఖాళీ స్థలం శ్రీ మండా ప్రసాద్, తండ్రి: వెంకటేశ్వరరావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** బై-పాస్ రోడ్డు సరిహద్దు, **పడమర:** ఆళ్ళ రామారావు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** కట్ట పెద కోటయ్య గారికి చెందిన కుంట, **ఉత్తరం:** ఆళ్ళ వేణుగోపాల్ గారికి చెందిన ఆస్తి.

గమనిక: పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి 20-06-2025 తేదీన జారీ చేసిన మునుపటి స్వాధీనం నోటీసు ఉపసంహరించబడిందని దయచేసి గమనించండి.

తేది: 10-07-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया — यूनियन बैंक ऑफ़ इंडिया / भारत सरकार का उपक्रम — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి తోట పద్మావతి,** భర్త: లేట్ సుబ్బా రావు, 4వ అంతస్తు, ఫ్లాట్ నెం. ఎఫ్-4బి, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్స్, సీతారాం నగర్, వార్డు నెం. 22, గుంటూరు-522001. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 31.12.2024 నాటికి రూ.1,23,65,535.79** (అక్షరాలా ఒక కోటి ఇరవై మూడు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల ముప్పై ఐదు రూపాయల డెబ్భై తొమ్మిది పైసలు మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 06.01.2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 10-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 31.12.2024 నాటికి రూ.1,23,65,535.79** (అక్షరాలా ఒక కోటి ఇరవై మూడు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల ముప్పై ఐదు రూపాయల డెబ్భై తొమ్మిది పైసలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడేపల్లి, రైల్వే స్టేషన్ రోడ్డు, హెలిప్యాడ్ దగ్గర, అసెస్మెంట్ నెం.1143000582, బ్లాక్ నెం.3, రెవెన్యూ వార్డు నెం.03, డి.నెం.219, డోర్.నెం.3-97లో 462.24 చ.గ.ల విస్తీర్ణంలో ఆర్.సి.సి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఏసిసి షీట్ బిల్డింగ్‌తో గల నివాస భూమి శ్రీమతి తోట పద్మావతి, భర్త: లేట్ సుబ్బారావు గారి పేరున కలదు. హద్దులు: **ఉత్తరం:** జి సుబ్బమ్మ & ఉత్తరుల ఆస్తి-87.0 అడుగులు, **దక్షిణం:** కె.చిన్న వెంకట రెడ్డి కాంపౌండ్ గోడ ఆస్తి-88.2 అడుగులు, **తూర్పు:** మున్సిపల్ రోడ్డు 47.6 అడుగులు, **పడమర:** ఎం.రంగారెడ్డి గారి ఆస్తి-47.6 అడుగులు.

గమనిక: పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి 20-06-2025 తేదీన జారీ చేసిన మునుపటి స్వాధీనం నోటీసు ఉపసంహరించబడిందని దయచేసి గమనించండి.

తేది: 10-07-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్
విజయవాడ
ఆర్.పి. నెం. 33/2025

నల్లూరి కోటేశ్వరరావు మరియు మరొకరు
...పిటీషనర్లు
వర్సెస్
1) గజ్జి రాంబాబు (డైడ్)
2) శ్రీమతి గజ్జి అరవింద మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు

నోటీసు

To,
రెస్పాండెంట్ నెం.5: సయ్యద్ అల్లాబక్షు,
డైరెక్టరు: విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రస్తుత నివాసం: ఫ్లాట్ నెం. 103 లక్ష్మీ నిలయం, 4వలైను, దేవ్‌పురం గుంటూరు-522002.
రెస్పాండెంట్ నెం.6: శ్రీమతి సయ్యద్ జరీనా బేగం, W/o. సయ్యద్ అల్లాబక్షు, డైరెక్టరు: విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రస్తుత నివాసం:ఫ్లాట్ నెం. 103,లక్ష్మీనిలయం 4వలైను,దేవ్‌పురం, గుంటూరు-522002
(రాష్ట్రకమీషన్ ఇచ్చిన IA/672/2025ఉత్తర్వుల ప్రకారం ఈనోటీసు మీకు జారీచేయబడినది.)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై తెలిపిన పిటీషనర్లు అయిన శ్రీ నల్లూరి కోటేశ్వరరావు మరియు మరొకరు, డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రసల్ కమీషన్, గుంటూరులో I.A.272/2023 in C.C.337/2019 లో డాకెట్ ప్రొసీడింగ్స్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన ఉత్తర్వులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ లో రివిజన్ పిటీషన్ RP/33/2025 పై పిటీషనర్లు దాఖలు చేసినారు. సదరు పిటీషన్‌లో మీ యొక్క హాజరుకొరకు **తేది. 04-08-2025న** వాయిదా అయివున్నది. కావున పైతెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ నందు **తేది. 04-08-2025న** ఉ॥గం॥**10.30**ని॥లకు మీరు స్వయంగాగానీ లేదా మీ తరుపున న్యాయవాది గారి ద్వారా హాజరై మీయొక్క అభ్యంతరములు,ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల పై పిటీషన్ మీపరోక్ష మందు తీర్మాణించెదరని తెలియజేయడమైనది.

MANNE HARI BABU, Advocate
#27-6-84, Governorpet, Vijayawada. ✆ **94404 82681**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్
విజయవాడ
ఆర్.పి. నెం. 34/2025

నల్లూరి కోటేశ్వరరావు మరియు మరొకరు
...పిటీషనర్లు
వర్సెస్
1) గజ్జి రాంబాబు (డైడ్)
2) శ్రీమతి గజ్జి అరవింద మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు

నోటీసు

To,
రెస్పాండెంట్ నెం.5: సయ్యద్ అల్లాబక్షు,
డైరెక్టరు: విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రస్తుత నివాసం: ఫ్లాట్ నెం. 103 లక్ష్మీ నిలయం, 4వలైను, దేవ్‌పురం గుంటూరు-522002.
రెస్పాండెంట్ నెం.6: శ్రీమతి సయ్యద్ జరీనా బేగం, W/o. సయ్యద్ అల్లాబక్షు, డైరెక్టరు: విజయసారథి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రస్తుత నివాసం:ఫ్లాట్ నెం. 103,లక్ష్మీనిలయం 4వలైను,దేవ్‌పురం, గుంటూరు-522002
(రాష్ట్రకమీషన్ ఇచ్చిన IA/673/2025ఉత్తర్వుల ప్రకారం ఈనోటీసు మీకు జారీచేయబడినది.)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై తెలిపిన పిటీషనర్లు అయిన శ్రీ నల్లూరి కోటేశ్వరరావు మరియు మరొకరు, డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రసల్ కమీషన్, గుంటూరులో I.A.273/2023 in C.C.337/2019 లో డాకెట్ ప్రొసీడింగ్స్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన ఉత్తర్వులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ లో రివిజన్ పిటీషన్ RP/34/2025 పై పిటీషనర్లు దాఖలు చేసినారు. సదరు పిటీషన్‌లో మీ యొక్క హాజరుకొరకు **తేది. 04-08-2025న** వాయిదా అయివున్నది. కావున పైతెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ నందు **తేది. 04-08-2025న** ఉ॥గం॥**10.30**ని॥లకు మీరు స్వయంగాగానీ లేదా మీ తరుపున న్యాయవాది గారి ద్వారా హాజరై మీయొక్క అభ్యంతరములు,ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల పై పిటీషన్ మీపరోక్ష మందు తీర్మాణించెదరని తెలియజేయడమైనది.

MANNE HARI BABU, Advocate
#27-6-84, Governorpet, Vijayawada. ✆ **94404 82681**

పి4 కింద మార్గదర్శులను గుర్తించండి

జిల్లా అధికారులు ప్రతిఒక్కరూ ఒక పేద కుటుంబాన్ని దత్తత తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పి4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలని కలెక్టర్ పి అరుణ్‌బాబు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్‌షిప్) కార్యక్రమంపై సీపీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, తదితరులతో- టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జీరో పావర్టీ పీ4 కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా బంగారు కుటుం బాలను గుర్తించామనీ, వారి భవితకు భరోసా కల్పించేందుకు దాతలను (మార్గదర్శ కులను) గుర్తించాలన్నారు. ఆగస్టు15వ తేదీనాటికి అర్హత కలిగిన బంగారు కుటుంబా లను దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులను గుర్తించాలన్నారు. మార్గదర్శకుల గుర్తింపు కోసం పరిశ్రమల శాఖ, డీఈవో, ఎస్ఎస్ఏ ఏపీసి, డిపిఓ, డిఎంహెచ్వో, డ్రగ్స్ ఎడి, డిటిసి, డిసిఓ, తదితర అన్ని శాఖల అధికారులు వారి పరిధిలోని పరిశ్రమల యాజమాన్యాలు, పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్నవారు, ఎన్ఆర్ఐ, ఎన్ఆర్ఈలు, డాక్టర్లు, హౌస్ సర్జన్లు, మెడికల్ షాప్ వారు, ఫర్టిలైజర్స్ షాప్స్, వెహికల్ డీలర్స్, అన్ని రకాల సంస్థలు, అసోసి యేషన్లతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా అధికారులందరూ ఒక్కో కుటుం బాన్ని దత్తత తీసుకోవాలన్నారు. ఈనెల 17 నుంచి ఆగస్టు 5 వరకు ఈ కార్యక్రమంపై గ్రామ, వార్డు సభలు నిర్వహిం చాలన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు ఎంపిక చేసిన బంగారు కుటుంబాల వద్దకు వెళ్లి చదువు, ఇల్లు, ఇతర ఏ రకమైన సాయం కావాలి, తదితర వివరాలపై సర్వే చేపట్టాలన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

లూజు, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి జగ్గారావు



డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న జగ్గారావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

లూజు, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని విత్తన వ్యాపారులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం.జగ్గారావు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో నరసరావుపేట పట్టణ పరిధిలోని విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ విత్తనడీలర్లు తప్పనిసరిగా విత్తన నిల్వలు ముద్రణ తేదీ, విక్రయ ధర తప్పనిసరిగా దుకాణాలలో ప్రదర్శించా లని, విధిగా స్టాక్ రిజిస్టర్‌లో కూడా పొందుపరచాలని సూచిం చారు. విత్తన నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా ప్రదర్శించిన నిల్వలకు, స్టాక్ రిజిస్టర్‌లోని వివరాలకు, వాస్తవ నిల్వలకు వ్యత్యాసం ఉంటే ఆయా నిల్వలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. డీలర్లు ఎవనిజూ విత్తన చట్టాన్ని అతిక్రమించి వ్యాపారం చేయ కూడదనీ, విత్తన దుకాణాలను నిత్యం వ్యవసాయ శాఖ అధికారుల నిఘా ఉంటుందన్నారు. రైతులు కూడా తప్పని సరిగా కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు పొందాల న్నారు. పంట కాలం పూర్తయ్యే వరకు రసీదులు, విత్తన సంచులు భద్రపరుచుకోవాలన్నారు. రైతులు అడిగిన విత్తనాలు మాత్రమే విక్రయించాలని అలా కాకుండా అధిక లాభాలు వచ్చే విత్తనాలు అమ్ముకోవడం కోసం రైతులను మోసం చేసినా, నిబంధనలు అతిక్రమించిన విత్తన దుకాణ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో నరసరావుపేట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కెవి శ్రీనివాసరావు, నరసరావుపేట మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఐ శాంతి, వ్యవసాయ విస్తరణ అధికారులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం కోసం స్థల పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్లలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కోసం శనివారం గురజాల ఆర్డీవో మురళీకృష్ణ మాచర్ల తహశీల్దార్ కిరణ్‌కుమార్‌తో కలసి స్థల పరిశీలన చేశారు. మాచర్లలకు కేంద్రీయ విద్యాలయం మంజూరు అయిన నేపథ్యంలో గతంలో మాచర్ల మండలం తాళ్ళపల్లి వద్ద భూములను పరిశీలించారు. అయితే మాచర్ల పట్టణంలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు సౌకర్యంగా వుంటుందని భావించిన అధికారులు పట్టణ శివారు మండాది రోడ్డులోని వై జంక్షన్ వద్ద భూములను పరిశీలన చేశారు. వై జంక్షన్ వద్ద



స్థల పరిశీలన చేస్తున్న ఆర్డీవో, తహశీల్దార్

అందుబాటులో వున్న ప్రభుత్వ భూమి కేంద్రీయ విద్యాల యానికి అనువుగా వుంటుండా లేదా అని భూమిని, సంబంధిత మ్యాపులను పరిశీలించారు. పరిశీలన కార్యక్రమంలో సర్వేయర్, రెవిన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు మద్దతుగా సిఐటియు బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీలో సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- నరసరావుపేట

ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోబైక్ ర్యాలీ నిర్వహిం చారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్‌లను తక్షణం నెరవేర్చా లని మూడు నెలలుగా మున్సిపల్ కార్మికులు జీతాలు పెంచాలని ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వంలో, మున్సిపల్ అధికారులలో ఎటువంటి చలనం లేదని సిఐటియు గౌరవాధ్యక్షులు శిలార్ అన్నారు. కార్మికుల కార్మికుల మధ్య గొడవలు సష్టించడానికి ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పిలుపు మేరకు శుక్రవా రం నరసరావుపేట పట్టణంలోనూ మున్సిపల్ కార్మికులకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో ఈ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మున్సిపల్ ఇంజనీర్ కార్మికులకు జీవో 36 ప్రకారం జీతాలు పెంచాలని లేదంటే ఈనెల 12వ తేదీ అర్ధరాత్రి నుంచి ఇంజనీరింగ్ విభాగం కార్మి కులు సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు. మూడు రోజుల్లో మా నాయకులను పిలిచి చర్చలు జరిపి న్యాయం చేయాలని లేని పక్షంలో 15వ తారీకు నుంచి శానిటేషన్ కార్మికులూ సమ్మెలో పాల్గొంటారని పరిస్థితి అంతవరకు రానీయకుండా ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచి కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బైక్ ర్యాలీకి స్పందన వచ్చిందని పట్టణంలోని ప్రజలు కార్మికులకు సంఘీభావం తెలిపాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న గుంటూరు విజయకుమార్

స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని వ్యతిరేకించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని మాదల గ్రామంలో తూర్పు బజారులో సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుం టూరు విజయ్‌కుమార్ పాల్గొన్ని మాట్లాడుతూ మీ ఇంటిలో బాగున్న మీటర్లను తొలగించి అదానీ కంపెనీ స్మార్ట్ మీటర్లను బిగించ డానికి వస్తున్నారనీ, జాగ్రత్తగా ఉండాలనీ అన్నారు. మీటర్లను బిగించి పగలు ఒకరేటు, రాత్రికి ఒక రేటు వచ్చే విధంగా చేసి భారీగా బిల్లులు పెంచనున్నారన్నారు. నాయకులు గారా జాలయ్య, కందిమళ్ళ సాంబశివరావు, ఇందూరి సత్యనారా యణరెడ్డి, చింతపల్లి నాగ మల్లేశ్వర రావు గుంటుపల్లి రజిని, ధరణికోట విమలసుధ, కంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



డ్రోన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రైతులకు సబ్సిడీపై డ్రోన్లు పంపిణీ

ప్రజాశక్తి - వెల్దుర్తి

డ్రోన్లతో వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు నాంది ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇందుకు ఆంధ్ర ప్రదేశ్ లోని పల్నాడు జిల్లా వేదిక కానుంది ఆయన అన్నారు. వెల్దుర్తి మండల పరిధిలోని బోదెల వీడు పంచా యతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ రైతులకు కిసాన్ డ్రోన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరవ్వడంతో వ్యవసాయ శాఖ ఏడి జగదీశ్వర్ రెడ్డి వెల్దుర్తి ఏవో బాలాజీ గంగాధర్ మండల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యేకు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వ్యవసాయ శాఖ 80శాతం సబ్సిడీతో వ్యవసాయ రైతులకు అందజేస్తున్న కిసాన్ డ్రోన్‌ను పరిశీలించి మండల శాఖ అధికారులతో టిడిపి ప్రజా ప్రతినిధులతో వ్యవసాయ రైతులతో కలిసి కిసాన్ డ్రోన్‌ను ప్రారంభించారు. శాసన సభ్యు లు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కిసాన్ డ్రోన్‌ను ఉపయో గించుకొని వ్యవసాయ రైతులు తక్కువ పెట్టుబడితో వ్యవసా యం సాగు చేసి ఎక్కువ దిగుబడులు సాధించేందుకు అధునీ కరణ పద్ధతిలో ఈ యంత్రాన్ని కనుక్కోవడం జరిగిందన్నారు. డ్రోన్‌తో పంట పొలాల్లో నీలమందు పిచికారి చేసుకొని రైతులు ఎక్కువ దిగుబడి సాధించేందుకు ఈ అధునాతన యంత్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తదుపరి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బోదెలవీడు రైతులకు హైబ్రిడ్ కంది విత్తనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు అంద జేశారు. కార్య క్రమంలో తెలుగు దేశం పార్టీ యువ నాయ కులు జూలకంటి అక్కిరెడ్డి, బోదులవీడు సర్పంచి ధర్మవరపు శ్రీనివాసరావు, మందలపు రామకృష్ణ, గుండా కృష్ణమూర్తి, గుజ్జల పాపిరెడ్డి, రాజబోయిన మధు, వజ్రం నాయక్, వ్యవసాయాధికారులు రైతులు పాల్గొన్నారు.

రైతుల వద్ద కందులు కొనుగోలు చేయండి : జీవీ

ప్రజాశకి - వినుకొండ

నియోజకవర్గంలోని కంది రైతుల వద్ద ఉన్న కందులు కొనుగోలు చేయాలని వినుకొండ దాల్ మిల్లర్స్‌ను ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. శుక్రవారం చీఫ్ విప్ కార్యాలయంలో ఆయన మిల్లర్స్ తో సమావేశమయ్యారు. కందులు ధరలు తగ్గ తున్న నేపథ్యంలో నియోజవర్గంలోని ఐదు మండలాల రైతుల వద్ద ఉన్న కందులను మిల్లర్లు మెరుగైన ధర చెల్లించి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు, మిల్లర్లకు అనుకూలమైన ధరను మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా నిర్ణయించి సోమవారం నుండి కొనుగోలు ప్రారంభించాలని తెలిపారు. నియోజకవర్గంలోని రైతుల వద్ద ఉన్న కందుల నిలువలను వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి ఆ నివే దిక ప్రకారం డాల్ మిల్లర్స్ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను జీవి ఆదేశించారు. సమావేశంలో వినకొండడాల్ మిల్లర్స్ అసోసి యేషన్ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గిలో నీటి కష్టాలు

ప్రజాశక్తి -దుర్గి

మండల కేంద్రమైన దుర్గిలో నీటి కష్టాలు మొదల య్యాయి. వారం రోజులుగా నీళ్ల లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఎండాకాలంలో రోజు మార్చి రోజు నీళ్ల వచ్చేవనీ, వారం రోజుల నుండి నీళ్ల పూర్తిగా రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. మండల కేంద్రమైన దుర్గి ప్రజలు కిలోమీటర్ల దూరం వెళ్లి నీళ్లను తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నీళ్ల దొరకని పరిస్థితి ఏర్పడడం ఆశ్చర్యకరంగా ఉందని, డబ్బులు చెల్లించి ఆటోల్లో ట్రాక్టర్లలో నీళ్ల తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. సంబంధిత అధికారులను వివరణ కోరగా సాగర్ నుండి వచ్చే నీరు కాలువల ద్వారా రాకపోవడంతో అడుగంటా యని మోటార్ల ద్వారా నీళ్లలో సరఫరా చేయడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నావని అధికారులు చెబుతున్నారని అంటున్నారు. నాగార్జునసాగర్ నీళ్లను బుగ్గ వాగు డ్యాముకు వదిలి నేల కష్టాలను తొలగించాలని సంబంధిత అధికారు లను ప్రజలు వేడుకుంటున్నారు. వచ్చే రోజుల్లో ఇదేవిధంగా ఉంటే గ్రామాలను వదిలి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుం దని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాలకు నీరు అందినా దుర్గిలో నీటి కష్టాలు తప్పడం లేదని అంటున్నారు. బుగ్గ డాం వాగు దుర్గికి దగ్గర్లో ఉన్న నీటిని సరఫరా చేయడానికి ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా మాచర్ల ఎమ్మెల్యే, దుర్గి మండల సంబంధిత అధికారులు కలగ జేసుకొని రానున్న రోజుల్లో దుర్గికి నీటికష్టాలు రాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

'అన్నదాత సుఖీభవ' అర్హుల జాబితా విడుదల

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలోని అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఆయా రైతు సేవా కేంద్రాల్లో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి కట్టా లక్ష్మారెడ్డి తెలిపారు. జాబితాలో పేరు లేని వారు రైతు సేవ కేంద్రాల్లోనే సిబ్బందిని సంప్రదించాలన్నారు మండల వ్యాప్తంగా 5941 మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు.

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విజ్ఞాన కేంద్రంలో ఆదివారం బసవ గ్యాస్ట్రో అండ్ లివర్ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్వలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, హెపటోబిల్లియరీ సర్జన్ డాక్టర్ వేమూరి ప్రసన్నకుమార్ పాల్గొని వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. బిపి, షుగర్, ఈసిజి, జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ వ్యాధులు, లివర్, గ్యాస్ట్రబుల్ వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారన్నారు. నరసరావుపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు.

ఇంజినీరింగ్ కార్మికులకు జీవో ప్రకారం జీతాలివ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఇంజనీరింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం జీతాలు ఇవ్వాలని కోరుతూ, శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తాడేపల్లి రూరల్ గ్రామాలైన కొలనుకొండ, వడ్డేశ్వరం, కుంచనపల్లి, ఇప్పటం, ప్రాతూరు, గుండి మెడ, చిర్రావూరు, మెల్లెంపూడి గ్రామాలలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత 12 రోజులకు పైబడి న్యాయబద్ధంగా తమకు జీవో ప్రకారం రావలసిన జీతాల కోసం నిరాహార దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టీ పట్ట నట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. ఒకవైపున నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి కార్మికులు ఇబ్బందులు పడుతుంటే, చాలీచాలని జీతాలతో కార్మికులు కుటుంబాలను పోషించుకోవడం కష్టతరమవుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా 12 వేలకు పైబడి ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు జీతాలు తీసుకుంటున్నారని నెపంతో పథకాలు కోత విధించడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం వెంటనే ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన జీతాల సమస్య పరిష్కరించకుంటే, జులై 12వ తేదీ అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె చేస్తారని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి స్కీం వర్కర్లు అయిన అంగన్‌వాడీ, ఆశ, పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా వైరస్ వంటి భయంకర పరిస్థితులలో వీధులను శుభ్రం చేసి, పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పరిపాలనకు నిదర్శనంగా ఉందన్నారు. వెంటనే పారిశుద్ధ్య కార్మికులకు, ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. కార్మికులకు జీతాలు ఇవ్వని పక్షంలో ఈనెల 16వ తేదీ నుండి పారిశుద్ధ్య కార్మికులు కూడా ఇంజనీరింగ్ కార్మికులతో పాటు నిరవధిక సమ్మెలో భాగస్వామ్యం అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ తాడేపల్లి మండలం పారిశుద్ధ్య కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేకల డేవిడ్, చొక్కా మరియాదాస్, వెంకటేశ్వర్లు, సిద్దిల ప్రసన్నకుమార్, పాతూరు అశోక్, ప్రాతూరు నాగేశ్వరరావు, బండారు రవికుమార్, కనపాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న తాడేపల్లి మండల పారిశుద్ధ్య కార్మికులు


డ్రోన్‌ను ఆపరేట్ చేస్తున్న కమిషనర్

డ్రోన్ ద్వారా తాగునీటి సరఫరాను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - గుంటూరు

నగరంలో త్రాగునీటి సరఫరా పట్ల ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు భాధ్యతగా, అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ స్తంబాల గరువు, గుజ్జనగుండ్ల రిజర్వాయర్లను డ్రోన్ ద్వారా పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి రిజర్వాయర్‌ని నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా తాగునీటి సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాని గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే పైప్‌లైన్ లీకులను ఎప్పటికప్పుడు మరమ్మతు చేయించాలని, త్రాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రిజర్వాయర్లను శుభ్రం చేసిన వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేసి, నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, కార్మికులు మధ్యాహ్నం సమయంలో డ్రైన్లు శుభ్రం చేయట్లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇన్‌స్పెక్టర్లు ఎస్ఎస్‌లు మధ్యాహ్నం సమయంలో కార్మికుల పనితీరుని మెరుగ్గా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, కమర్షియల్ సంస్థలు వ్యర్థాలను రోడ్ల మీద వేయకుండా నోటీసులు ఇవ్వాలన్నారు. పర్యటనలో ఇంజి నీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.


డైనింగ్ హాలును ప్రారంభిస్తున్న కమిషనర్, ఎమ్మెల్యే

ఐటిసి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాలు, మరుగుదొడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరంలో ఐటిసి బంగారు భవిష్యత్ నగరపాలక సంస్థతో కలిసి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, కమ్యూనిటి టాయ్ లెట్స్ నిర్మాణం, పాఠశాలల్లో డైనింగ్ హాల్స్ నిర్మాణం చేయడం అభినందనీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఎన్జీఓ కాలనీ మునిసిపల్ స్కూల్లో విద్యార్థుల కోసం ఐటిసి వారు నిర్మించిన డైనింగ్ హాల్, తుఫాన్ నగర్‌లోని కమ్యూనిటీ టాయిలెట్లను పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవితో కలిసి కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా ఐటిసి వారు సేవా కార్యక్రమాలు, ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించటానికి జిఎంసితో కలిసి కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఆరుబయట ఆహారం తీసుకోకుండా డైనింగ్ హాల్ నిర్మాణం చేసిన ఐటిసి సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఐటిసి ఏబిడి వైస్ ప్రెసిడెంట్ వీరా స్వామీ మాట్లాడుతూ తుఫాన్ నగర్‌లో రూ.12 లక్షలతో కమ్యూనిటి టాయ్‌లెట్స్, ఎన్జీఓ కాలనీ మున్సిపల్ స్కూల్లో రూ.8 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఐటిసి బంగారు భవిష్యత్ పిఎం గౌరీనాయుడు, ఫినిష్ సొసైటీ మేనేజర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి - తుళ్లూరు

అర్జీలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ తెలిపారు. శుక్రవారం స్థానిక సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో రైతులు,రైతు కూలీల నుంచి 28 అర్జీలు అధికారులకు అందాయి. భూమి వ్యవహారాలకు సంబంధించి 22, ప్లానింగ్ విభాగం 2,డెవలప్ మెంట్ ప్రమోషన్ 1,సామాజిక సంక్షేమం 2, ఇన్ఫ్రా 1చొప్పున అర్జీలు అందినట్లు అధికారులు చెప్పారు. భూసమీకరణ పథకం, గ్రామకంఠం సమస్యలు, రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు,వార్షిక కౌలు చెల్లింపు తదితర సమస్యల కూడా రాజధాని ప్రాంతవాసులు అర్జీలను అడిషనల్ కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్‌కు అందజేశారు. అర్జీదారులు అందజేసిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. సిఆర్‌డిఎలోని వివిధ విభాగాల అధికారులు అర్జీలను పరిశీలించి కొన్నింటిని పరిష్కారం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని అదనపు కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. గ్రీవెన్స్ డేలో గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి.శ్రీనివాస నాయక్, ఎం.శేషిరెడ్డి, కె.ఎస్.భాగ్యరేఖ, పి.పద్మావతి, జి.రవీందర్, జి.భీమారావు, సిఆర్‌డిఎ సర్వే విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ జి.పాండురంగారావు రామకృష్ణన్, తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్

డెంగీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించండి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

డెంగీ లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న వైద్యులను సంప్రదించాలని కోలోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎం.దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రత్తిపాడు మండల కేంద్రంలో డెంగీ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ వర్షం కాలం మొదలైంది కాబట్టి పరిశుభ్రత పాటించాలని అన్నారు.ఎవరికైనా తీవ్రమైన జ్వరం, కీళ్ల కండరాల నొప్పులు,చర్మం పై ఎర్రటి దద్దుర్లు లాంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని అన్నారు. ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నిల్వ ఉన్న నీళ్లను గుర్తించి వారిని ఖాళీ చేయించడం లేదా అందులో లార్వా పెరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఓ.నాగేశ్వరరావు నాయక్,హెచ్.వి పద్మ, ఎస్‌యు ఓ. ప్రసన్న కుమార్, ఎంపిహెచెస్ నరసింహారావు, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


వంగిపోయిన వంగిపురం సైనింగ్ బోర్డు

'వంగి'పురం సైన్ బోర్డులు!

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల పరిధిలోని వంగిపురం సూచిక సైనింగ్ బోర్డు వంగి పోయి, అలాగే గనిక పూడి గ్రామం సూచిక సైనింగ్ బోర్డు ముళ్ళ పొదలలో పూడి పోయి ఉండటం గ్రామాల సూచిక ఆధారంగా ఉండాల్సిన సూచిక సైనింగ్ బోర్డు లు ఇలా ఉండటం చేత వాహనదారులు ఇబ్బంది గురవుతున్నారు. అధికారులు సైనింగ్ బోర్డులు సరిచేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ఉర్దూ హైస్కూల్ ఏర్పాటుకు కృషి : మంత్రి మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

విద్యార్థుల ఆసక్తి, తల్లిదండ్రుల అభిరుచులకు అనుగుణంగా పట్టణంలో ఉర్దూ హై స్కూల్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక మారిసుపేటలోని నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో సుందరీకరించిన మున్సిపల్ ముస్లిం ఎలిమెంటరీ స్కూల్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ సుమారు 70 వేల రూపాలయ సొంత నిధులతో ఉర్దూ పాఠశాలను సుందరీకరించిన పాఠశాల ఉపాధ్యాయురాలు భట్టిప్రోలు మాధవి, ఆమె కుటుంబ సభ్యుల చొరవ అభినందనీయం అన్నారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాల అదనపు గదులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. తొలుత పాఠశాలకు వచ్చిన మంత్రికి ఎన్‌సిసి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కమిషనర్ వి.లక్ష్మీపతిరావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సయ్యద్ ఖలేదా నసీం, ఎంఈవో2 వి. జయంతి బాబు, ఎన్‌సిఆర్‌ఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కరీముల్లా, ఎన్‌సిసి ఉపాధ్యాయులు వెంకట్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ పాల్గొన్నారు.


ఎలిమెంటరీ స్కూల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నాదెండ్ల


మాట్లాడుతున్న ప్రియదర్శిని కాలేజి సిబ్బంది

ప్రియదర్శిని కాలేజీకి అటానమస్ హోదా

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రతీపాడు నియోజక వర్గ పరిధిలోని వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని ప్రియదర్శిని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాల 2025-2026 విద్యా సంవత్సరము నుండి ప్రతిష్టాత్మకమైన స్వయంప్రతిపత్తి (Autonomous) హెూదాను సాధించిందని కళాశాల సెక్రటరీ చందు విజయలక్ష్మి శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ విద్యా రంగంలో నాణ్యత, నైపుణ్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. ఈ కృషికి గుర్తింపుగా, 2024 సంవత్సరంలో మా కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC) నుండి 2(f) హెూదా లభించింది. ఇది మా విద్యా ప్రమాణాలకు, మౌలిక సదుపాయాలకు, బోధనా పద్ధతులకు ఒక గొప్ప గుర్తింపు. అదే సంవత్సరంలో, NAAC B++ గ్రేడ్ సాధించడం మా నిబద్ధతకు నిదర్శమన్నారు. భవిష్యత్‌లో నూతన టెక్నాలజీ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నామని, పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని మరింత పెంచుకోనున్నామని చెప్పారు. మా లక్ష్యం కేవలం ఇంజనీర్లను తయారు చేయడం మాత్రమే కాదు, సమాజానికి ఉపయోగపడే, నూతన ఆవిష్కరణలు చేయగల సమర్థవంతమైన పౌరులను తయారు చేయడమే అని వివరించారు.ఈ విజయానికి కారణమైన యుజిసి, జెఎన్‌టియుకె, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

హర్షవర్ధన్‌కు నారాయణ కాలేజీ సత్కారం

ప్రజాశక్తి - మాచర్ల


మెడల్ అందుకున్న హర్షవర్ధన్

ఇంటర్ మెదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను గుంటూరు నారాయణ కళాశాల యాజమాన్యం సత్కరించింది. మాచర్ల పట్టణానికి చెందిన పిట్టల హర్షవర్ధన్ ఎంపిసి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాల్లో 470మార్కులకు 462 మార్కులు సాధించి నందుకు గానూ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ మెడల్, ప్రశంసాపత్రాన్ని ఇచ్చి అభినందించారు. కుమారుడు హర్షవర్ధన్ ప్రతిభ పట్ల తండ్రి పిట్టల అమర లింగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశాడు.


విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

విద్యార్థులకు యూనిఫామ్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పన, విద్యార్థులకు విద్యాకిట్లను పంపిణీకి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణం నిమ్మతోటలోని శ్రీ సిల్మన్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు యూనిఫామ్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపు తుందన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని తద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి భోజన సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపాల్ చైర్మన్ నాగసరపు సుబ్బారాయ గుప్తా వార్డు టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఏపీ జెన్కో భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురి సౌత్ లో జెన్కో ఆఫీస్ భవన నిర్మాణం కోసం రెండు ప్రదేశాల్లో స్థలాన్ని గురజాల ఆర్డీవో వి.మురళీకృష్ణ, మాచర్ల తహశీల్దార్ బి. కిరణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ నివేదికను జిల్లా అధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు. వారివెట ఎన్ఎస్‌పి ఈఈ, ఏపీ జెన్కో ఎస్సీ, తదితరులున్నారు.

విధులపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

పోలింగ్ కేంద్రాల విధులు, నిర్వహణ, ఓటర్ల నమోదు, చేర్పులు, తొలగింపులుపై అవగాహన ఉండాలని పెదకూరపాడు తహశీల్దార్ ఎన్ ధనలక్ష్మి కోరారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరావతి మండలం నకు చెందిన బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బిఎల్ఓలు నిర్వహించవలసిన విధులు, వారు ఓటర్‌నకు ఏ దరఖాస్తులు ఏ సమయాలలో ఉపయోగించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిటి వంశీకష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం అధికారుల బాధ్యత : చీఫ్ విప్ జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

వివిధ అంశాల్లో న్యాయం, ఉపశమనం కోసం ప్రజలు ఇచ్చే అర్జీలు పరిశీలించి తక్షణ, సమర్థ పరిష్కారం చూపడం అధికారుల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అదే సమయం లో కష్టం చెప్పుకోవడానికి వచ్చే వారి పట్ల అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా, మానవతాదృక్పథంతో వ్యవహరించాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. శుక్రవారం తన స్థానిక కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా 5 మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, అభ్యర్థనలు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి సమస్యను అత్యంత బాధ్యతతో పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి అధికారి ప్రజలకష్టాలను అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగకుండా, సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించాలని అన్నారు. వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులన్నింటినీ నమోదు చేసి, వాటి పై చర్యలు చేపట్టే విధంగా ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న చీఫ్‌విప్ ఆంజనేయులు

సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారంలో ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ 9వ వార్డులో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించి కరపత్రాలు అందించారు.ఆంజనేయులు మాట్లాడుతూ గత పాలకులు రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు చేసి, చిన్న కాంట్రాక్టర్లను వేధించారని విమర్శించారు. 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీని నెరవేర్చేలా మంత్రి లోకేష్ విదేశాల్లో పెట్టుబడులు ఆకర్షించి రూ.9.34 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు సాధించారని, వాటితో 8.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. నాయకులు, అధికా రులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటి ఇంటికి తిరిగి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సిసి డ్రైన్స్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకులు దరువూరి నాగేశ్వర రావు, గోగినేని కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, మండల నాయ కులు శిరిగిరి గోపాలరావు, నాముశివ, బోప్పూడి శ్రీనివాస రావు, దరువూరి శ్రీను,కళ్ళం వీరభాస్కర్ రెడ్డి, ఆర్.నానయ్య, ఎం.చంద్రశేఖర్, రేషన్ డీలర్లు పఠాన్ రఫీ, కె.మనోజ్, పి.యల్లమంద, గనికపూడి శాంసోన్, చెల్లి ముసలయ్య, ఏ.ఈశ్వరరావు, ఏ. శ్రీనివాసరెడ్డి, డి. కళ్యాణ్, రామకృష్ణ, కోటేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పట్టణంలోని 31, 32 వార్డులలో శుక్రవారం నిర్వహించిన సూపరిపాలనలో-తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగవరపు సుబ్బరాయ గుప్త, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవీంద్ర, అబ్దుల్ గఫార్, బీజేపీ సమన్వయకర్త రంగిశెట్టి రామకష్ణ, మన్నన్ షరీఫ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాచర్ల శాసనసభ్యుల జూలకంటి. బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని గాదేవారిపల్లె గ్రామంలో శుక్రవారం "సుపరిపాలన, తొలి అడుగు ఇంటింటికి టిడిపి "కార్యక్రమాన్ని శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి చేపట్టారు.కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

హెపటైటిస్ బి, సి పరీక్షలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు, పల్నాడు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ వారి సహకారంతో హైపటైటిస్ నెగటివ్‌గా తేలినవారికి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని మాచర్లలో ప్రారంభించారు. ప్రాజెక్ట్ మేనేజర్ కోమలి మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవీ నివారణ కోసం పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు హైరిస్క్ ఉన్న వ్యక్తులకు, హెపటైటిస్ బి,సి పరీక్షలు నిర్వహించి, హెపటైటిస్ నెగటివ్‌గా తేలినవారికి వ్యాక్సిన్ వేస్తున్నారన్నారు. దాచేపల్లి రీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని రోప్‌లైన్ కాలనీలో, హెపటైటిస్ పరీక్షలు నిర్వహించామని, అందులో నెగటివ్‌గా వచ్చిన వారికి హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇస్తామని తెలిపారు. రీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఏఎన్ఎం యలమందమ్మ, మౌలాబీ, ఆషా పాల్గొన్నారు.


పరీక్షలు నిర్వహిస్తునన ప్రాజెక్టు మేనేజర్ కోమలి

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు - 1.85 లక్షల జరిమానా


సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రకుమార్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గణపవరం సెక్షన్ పరిధిలోని 14 గ్రామాలలో సిఆర్‌డిఎ సర్కిల్, విద్యుత్‌శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఎమ్.శ్రీనివాసరావు నేతృత్వంలోగుంటూరు టౌన్-2 ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వై.ఏడు కొండలు, డీపిఈ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించినట్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డి.రవీంద్రకుమార్ తెలిపారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణపవరం పరిశీలో 14 గ్రామాలలోలో 29 బ్యాచ్‌లుగా విద్యుత్‌దాడులు నిర్వహించి అనధికారికంగా అధికలోడు విద్యుత్ వినియోగం చేసుకుంటున్న 58 సర్వీసులకు రూ.1,85, 600 అపరాధ రుసుము కింద జరిమానా విధించటం జరిగిందన్నారు. విద్యుత్ చౌర్యం అనేది సామాజిక నేరం కింద పరిగణింప బడుతుందని దానికి జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. రాబోవు రోజులలో ఉన్నతాధికారుల ఆదేశాలతో అనధికార విద్యుత్ వినియోగం చేస్తే కేసులు కూడా బుక్ చేస్తామని తరుచుగా దాడులు నిర్వహిస్తామన్నారు. ఈ దాడులలో డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఏ.గురునాథ రావు, ఎన్.మల్లి కార్జునప్రసాద్, ది అశోక్ కుమార్, కె.రవికుమార్ 11 మంది అసిస్టెంట్ ఇంజనీర్స్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న గుండాల శ్రీను

బోరు ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం ఏకోనాంపేటలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో తాగునీరు నిమిత్తం బోరు ఏర్పాటుకు టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. మాజీ మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు గుండాల శ్రీను కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గుండాల శ్రీను మాట్లాడుతూ కొంతకాలంగా గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొనడంతో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవతో బోరునిర్మాణానికి భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. టీడీపీ నేతలు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి - క్రోసూరు


అవార్డు గహీతలను సన్మానిస్తున్న నాయకులు

మండల కేంద్రమైన క్రోసూరునారు శ్రీనివాస రెడ్డి ఆఫీసులో భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు శశి కుమార్ సూచనల మేరకు క్రోసూరు మండలంలో వివిధ స్థాయిలో అవార్డు గ్రహీతలను సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ భారతీయ జనతా పార్టీ క్రోసూరు మండల అధ్యక్షులు దమ్మాలపాటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నారు శ్రీనివాస్‌రెడ్డి , క్రోసూరు మండల జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్ రెడ్డి, క్రోసూరు వేణు గోపాల రావు పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలు కర్నాటి కృష్ణ రావు బోళ్ళ నరసింహారెడ్డి, శ్రీరామ్‌రాజేశ్వరరావుని సన్మానించారు.

హనుమంతరావుపై దాడి అమానుషం

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి రైతులు పక్షాన పోరాడే తిమ్మశెట్టి హనుమంతరావుపై తెలుగుదేశం పార్టీ నేత దాడి అమా నుషమని సిపిఎం కార్యదర్శి బి సూరిబాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సమస్యలపై పోరాటాలు చేపట్టిన ప్రజాసంఘాల నాయకులపై దాడులు చేస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని సూరిబాబు అన్నారు నియో జకవర్గం శాసనసభ్యులైనా భాష్యం ప్రవీణ్ కలుగజేసుకొని బాధితులకి న్యాయం చేయాలని ఎమ్మెల్యేని కోరారు. మొగల్ జానీ సమీర్‌పై హత్యా ప్రయత్నం కేసు నమోదు చేయాలని సూరిబాబు డిమాండ్ చేశారు. దొడ్లేరు గ్రామం మొగల్‌జానీ సమీరు జాగీర్ కాదన్నారు. పోలీస్ కఠినచర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు హనుమంతరావుకి రక్షణ కల్పించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-ఈపూరు

నేడు మండలంలో ఎ.ముప్పాళ్ళ,ఈపూరు, కొచ్చర్ల, ఊడిజర్ల విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేసినట్లు ఏఈ ఎస్ గాంధీబాబు శుక్రవారం తెలిపారు. వ్యవసాయ అవస రాల కోసం అర్ధరాత్రి 2 నుండి ఉదయం 9 గంటల వరకు అనంతరం మధ్యాహ్నం మూడు గంటల తర్వాత విద్యుత్ సరఫరా ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలో విద్యుత్ కోత విధిస్తున్నట్లు పెదకూరపాడు మండల విద్యుత్ శాఖ రామకృష్ణ తెలిపారు. ప్రతినెల రెండో శనివారంసబ్‌స్టేషన్‌లో చేపట్టే మరమ్మతులు కారణం గా ఉదయం 8 నుండి మధ్యాహ్నం రెండుగంటల వరకు విద్యుత్‌కోత అమలులో ఉంటుందన్నారు. విద్యుత్ విని యోగ దారులందరూ సహకరించాలని ఆయన కోరారు.

220 రోజులకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, డి.వెంకటరెడ్డి, కూరపాటి స్టీవెన్, సాంబయ్య, ఆశీర్వాదంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎసిసి కార్మికులు ఐక్యంగా నిలబడి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పట్టుదలతోటి పోరాడాలి అని చెప్పారు. ఇప్పటివరకు ఎంతో పట్టుదలగా పోరాడుతున్న మీకు సిఐటియు తరపున ధన్యవాదాలు తెలిపారు. దుర్గారావు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని చీల్చడానికి పాలకులు ప్రయత్నం చేస్తూనే ఉంటారని హెచ్చరించారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పట్టుదలగా ఉద్యమించడం ద్వారానే మన సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. దీక్షలో ఎం.పిచ్చయ్య, సూర్య ప్రకాష్, నాగేశ్వరరావు, సాంబయ్య, గురవయ్య కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, తుపాకుల నాగేశ్వరరావు, దుర్గాభవాని, ఇస్మాయిల్, బి.అంకయ్య, ఇమాంబి, శారద, చారమ్మ తదితరులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు



విగ్రహం వద్ద వెంకటేశ్వర్లు, రవిచంద్ర తదితరులు

అనుగు రాజు విగ్రహాన్ని రూపొందించిన కాటూరి శిల్పులు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

12వ శతాబ్దంలో పల్నాడును పరిపాలించిన అనుగు రాజు విగ్రహాన్ని తెనాలి సూర్య శిల్పశాల కళాకారులు రూపొందించారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల గంగమ్మ తల్లి గుడి ఎదురుగా ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు సూర్య శిల్పశాల వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా అలుగు రాజు విగ్రహాన్ని శుక్రవారం తెనాలి నుంచి గురజాలకు తరలించారు. అనుగు రాజు చరిత్రకు సంబంధించిన చిత్రాలు, ఫోటోలు అందుబాటులో లేకపోవడంతో, విగ్రహ నిర్మాణం ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పర్యవేక్షణలో విగ్రహ కమిటీ సూచనలతో శిల్పులు కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్రలు కళాత్మకంగా రూపొందించారు. కమిటీ సూచనలతో 9 అడుగుల నమూనా రూపొందించి సభ్యులు సంతఅప్తి వ్యక్తం చేసిన అనంతరం రూపొందించినట్లు తెలిపారు. సుమారు 700 కిలోల కాంస్యంతో శిల్పాన్ని తుదిరూపంలో మలిచామన్నారు. చారిత్రక ఆధారాల అనుసారం అనుగు రాజు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ ప్రాంతం నుండి వచ్చి పల్నాడును పరిపాలించారని నానుడి. ఈ నేపథ్యంలో అనుగు రాజు శరీరాకృతి, వస్త్రధారణను ఊహించి విగ్రహాన్ని రూపొందించామని శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్రలు తెలిపారు. విగ్రహాన్ని పిడుగురాళ్లకు తీసుకు వెళ్లేందుకు పెద్ద ఎత్తున విగ్రహ కమిటీ సభ్యులు, అనుగు రాజు అభిమానులు తెనాలికి చేరుకున్నారు.

బస్సు సౌకర్యం పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

గతంలో బస్సులు నడిచిన గ్రామాలకు బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని పలు గ్రామాల ప్రజలు కోరినట్లుగా మంగళగిరి ఆర్టీసీ డిపో డిఎం కె.పిచ్చయ్య తెలిపారు. శక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో పలు గ్రామాల వారు తెలియజేశారని తెలిపారు. మంగళగిరి నుండి అమరావతికి బస్సు సౌకర్యం మరల పునరుద్ధరిం చాలని, అదేవిధంగా తుళ్లూరుకు పునరుద్ధరిం చాలని కోరినట్లుగా తెలిపారు. మంగళగిరి పట్టణంలో మిద్ది సెంటర్ మీదగా తెనాలి బస్సులు నడపాలని కోరినట్లుగా తెలిపారు. వల్లభాపురంకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమస్యలన్నిటినిపై అధికారుల, పోలీసుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పినట్లుగా ఆయన తెలిపారు.

తెనాలిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - తెనాలిరూరల్

11 కెవి విద్యుత్తు లైన్లు మరమ్మత్తు కారణంగా నేడు పట్టణంలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సబ్ డివిజన్ తెనాలి డిఈఈ బి అశోక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెనాలి పట్టణంలో అలాగే రూరల్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వ్యాసరచన పోటీల్లో నారాకోడూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జరిగిన పోటీల్లో నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు తెలిపారు. జనాభా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు బోయపాలెంలోని డైట్ కాలేజీ శుక్రవారం జరిగాయి. చిత్రలేఖనంలో "మాదకద్రవ్యాలు పొగాకు నిషేధం" అనే అంశంపై 9వ తరగతి విద్యార్థిని కె.బిందుతేజ ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు. వ్యాసరచనలో "లింగ సమానత్వం గౌరవం" అంశంపై ఎం.దీక్షిత జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందిందని తెలిపారు. కార్యక్రమంలో నారాకోడూరు పాఠశాల డ్రాయింగ్ టీచర్ సాయి, విజేతలైన విద్యార్థులు, డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్, నరసరావుపేట ఉప విద్యాశాఖ అధికారి సుభాని సీనియర్ అధ్యాపకులు వై.శ్రీనివాసరావు అజయ్ కుమార్ విమల కుమారి పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు ప్రారంభమైన డిగ్రీ అడ్మిషన్లపై ఎటువంటి ప్రకటన చేయకపోవడం సరైనది కాదని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు శుక్రవారం మంగళగిరిలో ఉన్నత విద్య మండలి చైర్మన్ మధు మూర్తికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ మాట్లాడుతూ డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్ లేట్ అవడాన్ని అవకాశంగా తీసుకుని, ప్రైవేటు కళాశాలలు ముందస్తుగా విద్యార్థులను తమ వద్దకు ఆకర్షితులవుతున్నారని విన్నవించారు. దీంతో విద్యార్థులు ప్రైవేటు కళాశాలలో ఎక్కువగా జాయిన్ అయ్యే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మహర్షి, రాష్ట్ర నాయకులు రమణ, శంకర్, ప్రసాద్, అస్లం, తేజ తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత విద్యా మండలి చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఘనంగా ఎంప్లాయీస్ యూనియన్ 74వ వార్షికోత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఏపీఎస్ఆర్టీసీ మంగళగిరి డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ 74వ వార్షికోత్సవ మహోత్సవాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్త బస్టాండ్, గౌతమ బుద్ధ రోడ్డులోని ఎంప్లాయిస్ యూనియన్ జెండాను ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ ఆవిష్కరించారు. శుక్రవారం మంగళగిరి కొత్త బస్టాండ్ వద్ద డిపో కమిటీ, రీజనల్ కమిటీ, జోనల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్షులు బి.సాంబశివరావు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రీజనల్ నాయకులు పులి సత్యనారాయణ, మనోరంజన్ కుమార్, డిపో కార్యదర్శి నాగేశ్వరరావు, గ్యారేజ్ అధ్యక్షులు డి.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగులో సమస్యల వెల్లువ



ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనాలో తొలి అడుగు కార్యక్రమాన్ని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెనాలిలో నిర్వహించారు. శుక్రవారం స్థానిక 10,11 వ వార్డులతో పాటు కోపల్లె గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ప్రజా సంక్షేమాన్ని తిరిగి పునరుద్ధరించడానికి తెలుగుదేశం పార్టీ తొలి అడుగు నిర్వహిస్తున్నట్లు ఆలపాటి రాజా తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సందేహాలు, సలహాలను స్వీకరిస్తామన్నారు. వఅద్ధులు, వితంతువులు, వికలాంగుల సమస్యలతో పాటు, వార్డు, గ్రామ సమస్యలపై కార్యకర్తలతో కలియ తిరిగారు. కూటమి ప్రభుత్వంలో పాలన పారదర్శకంగా వుంటునదన్నారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - దుగ్గిరాల : విచ్చలవిడిగా దొంగతనాలు అని సోమవారం ప్రజాశక్తిలో వచ్చిన వార్తకు పోలీసులలో కదలిక వచ్చినది స్థానిక ఎస్సై ఎస్ వెంకట రవి ఆధ్వర్యంలో సిబ్బంది రికవరీ కోసం ప్రయత్నించగా శుక్రవారం వరకు 8 ద్విచక్ర వాహనాలను పట్టుకున్నట్లు తెలిసినది. ఈ క్రమంలో ఒకరిని అరెస్టు చేసి అతనిని ఇంట్రాగెట్ చేయగా ఇచ్చిన సమాచారం మేరకు మూడు కేసులు నమోదు చేసి ఈ వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అయితే మండల కేంద్రం దుగ్గిరాలలో దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి .గురువారం రాత్రి స్థానిక జంపాల వారి కళ్యాణ మండపం వద్ద ప్రముఖ ఎన్నారై జంపాల సుబ్బారావు కట్టిస్తున్న కర్మకాండల సత్రంలోని మోటార్ను దొంగలించినట్లు తెలిసినది.



ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

డెంగీపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి

జాతీయ డెంగీ మాసోత్సవం కార్యక్రమం మరియు డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తాడేపల్లి సీతానగరం ఎంపీపీ ఎలిమెంటరీ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు డెంగీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌యు ఓ.సుధీర్ కుమార్ మాట్లాడుచు ముఖ్యంగా ఏడిస్ దోమ కాటు ద్వారా డెంగీ వ్యాధి రావడానికి అవకాశం ఉంటుంది అని చెప్పారు. ముఖ్యంగా ఈ దోమ మన ఇంటి పరిసరాల్లో నిలవనీటిలో పెరిగి పగటిపుటే మనల్ని కుట్టడం ద్వారా డెంగీ వ్యాధి వచ్చే అవకాశం ఉందని వివరించారు. పరిసరాలు శుభ్రంగా నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని చెప్పారు. జ్వరం అని తెలిసిన వెంటనే దగ్గరలో గల ఆశా కార్యకర్త, ఏఎన్ఎంలను సంప్రదించాలి అని చెప్పారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్‌వైజర్ శివ శంకర్‌రావు, శ్రీనివాసరావు, విద్యార్థులు పెద్దలు పాల్గొన్నారు.




వైద్యులను సత్కరిస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

వైద్యుల సేవలు అమూల్యమైనవి

ప్రజాశక్తి - దుగ్గిరాల

వైద్యుల సేవలు అమూల్యమైనవని స్థానిక ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్ అన్నారు. జాతీయ వైద్యుల పక్షోత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం దుగ్గిరాల, ఈమని పీహెచ్సీలలో పనిచేసే డాక్టర్లను డాక్టర్ అబ్దుల్ రహమాన్, డాక్టర్ రహీమున్నీసా, డాక్టర్ ఇందిరాలను ఘనంగా సత్కరించారు. అంతకు ముందు భారతరత్న బీసీ రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దుగ్గిరాల, ఈమని పిహెచ్‌సి పరిధిలో పనిచేస్తున్న 30 మంది ఆశ వర్కర్లకు వాటర్ బాటిల్స్ స్టీల్ గ్లాసులు బహూకరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, జెట్టి బాలరాజు, పసుపులేటి గణేష్, జోగేంద్ర ప్రసాద్, షేక్ సుభాని కుర్రా నాగరాజు, వి.సుబ్బారావు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక బోస్ రోడ్ లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 50 మంది లబ్ధిదారులకు రూ.50,35,290 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ. 2.90 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కాలువల పనులు పరిశీలిస్తున్న తెనాలి సబ్‌కలెక్టర్

కాల్వల పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - దుగ్గిరాల

తెనాలి పట్టణ పరిధిలో జల రవాణా పునరుద్ధరించి క్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా శుక్రవారం కాలువను పరిశీలించేందుకు దుగ్గిరాల వచ్చారు. తెనాలి విఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్ కాలేజీ నుండి వైకుంఠపురం ఆలయం వరకు జల రవాణా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకున్నట్లు తెలుస్తోంది. తాడేపల్లి వద్ద కృష్ణా నది నుండి ప్రారంభమైన డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్ దుగ్గిరాల వద్ద అనేక కాలువలుగా విడిపోతుంది. వీటిలో తుంగభద్ర (మద్రాసు) నిజాంపట్నం తూర్పు పడమర పడవల కాలువలు ప్రధానమైనవి. పడవల కాలువ దుగ్గిరాల నుండి నిజాంపట్నం వరకు ఉంటుంది దీనితో పడవల కాలువకు ఏ విధంగా నీటి సరఫరా ఉంటుందో తెలుసుకు నేందుకు జలవనరుల శాఖ అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లేశ్వరి జలవనురుల శాఖ డిఈ ఆర్.శ్రీనివాసరావు ఏఈ ఎల్.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల పునర్వికాసంపై నేడు చర్చాగోష్టి

ప్రజాశక్తి - గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో నేడు స్థానిక బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ సమావేశ మందిరంలో 'చర్చా గోష్టి' నిర్వహిస్తున్నట్లు వేదిక ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల కన్వీనర్లు గోళ్ల నారాయణరావు, డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు, స్వర్ణ చినరామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అరసం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగే చర్చాగోష్టిలో పలువురు సాహితీ ప్రముఖులు పాల్గొంటా రన్నారు. గ్రంథాలయాల దశ, దిశ-ప్రజల కర్తవ్యం అనే అంశంపై మేధావుల అభిప్రాయాలు, సూచనలను క్రోడీకరించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తారని పేర్కొన్నారు.



నాగార్జునసాగర్ జలాశయం

545.30 అడుగులకు సాగర్ నీటి మట్టం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ నీటిమట్టం శుక్రవారం 545.30 అడుగులకు చేరింది. ఇది 199.5466 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 4,144, ఎస్ఎల్బీసీకి 1,100 క్యూసెక్కులు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం 5,244 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 1,24,800 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

నాగార్జున సాగర్‌కు భారీగా వరద నీరు

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీ వరద పోటెత్తుతోంది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 1,18,167 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 5,612 క్యూసెక్కులు ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 545.30 అడుగుల వద్ద నీరు ఉంది. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 195.9102 టీఎంసీలు. జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాకుమానులో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు నల్లమోతు రాజేంద్ర, పసుపులేటి శేషగిరిరావు, మదమంచి అప్పారావులతో కలిసి సందర్శించారు. కాకుమాను మండలం లో పొగాకు సాగుచేసిన ఐదు గ్రామాల రైతులవి మాత్రమే కాకుమాను కొనుగోలు కేంద్రంలో కొంటున్నారని మార్క్ ఫెడ్ అధికారులు తెలియజేశారు. పెదనందిపాడు మండల ంలో 16 గ్రామాలలో పొగాకు సాగు చేశారని కానీ, మండలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం



కాకుమానులో పొగాకు కొనుగోలు పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

సమంజసం కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, రైతులు పెదనందిపాడులో రాస్తారోకో సందర్భంగా కూడా అదే మాట చెప్పారని తెలిపారు. ప్రత్యేకించి అబ్బినేనిగుంటపాలెం గ్రామంలో 4,000 క్వింటాళ్ల పొగాకు స్టాకు ఉందని, గ్రామంలో పొగాకు అమ్ముడుపోక రైతు ఆత్మహత్యాయత్నం చేసుకోవడం వంటి దుర్బల పరిస్థితులు ఎదురయ్యాయని ఏబీ పాలెం రైతులు అజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోతే ఆందోళనకు సిద్ధపడతామని అజయ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొగాకు రైతులు మదమంచి నాగేశ్వరరావు, మాకినేని శ్రీకాంత్, మదమంచి రంగయ్య, మదమంచి మధుసూదన్ రావు, మాకినేని వెంకటేశ్వర్లు, మదమంచి శ్రీనివాసరావు, జాగర్లమూడి శ్రీనివాసరావు, జాగర్లమూడి కోటేశ్వరరావు, మాకినేని సాంబశివరావు, వేజెండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనాలి

ప్రజాశక్తి - గుంటూరు

జిల్లాలో రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకును గిట్టుబాటు ధరకు కొనగోలు చేయాలని, నాణ్యత లేదనే పేరుతో త్రిప్పి పంపించటం సరికాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావులు కోరారు. శుక్రవారం స్థానిక చుట్టగుంట సెంటర్ వద్ద మార్కెట్ యార్డులో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ఫిరంగిపురం మండలం తక్కెళ్ళపాడు, కండ్రిక, మేరికపూడి గ్రామాల రైతులతో మాట్లడారు. నల్లబర్లీ పొగాకులో తేమశాతం ఎక్కువగా వుందని, నాశిరకంగా వుందనే పేరుతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, దాదాపు 80 శాతం పొగాకు సి గ్రేడ్ కింద కొనుగోలు చేసి, తక్కువ ధర ఇస్తున్నారని తెలిపారు.దీంతో అత్యధిక మంది రైతులకు క్వింటాల్‌కు కేవలం రూ. 6వేలే దక్కుతుందన్నారు. కండ్రిక గ్రామానికి చెందిన కాంతారావు 16 చెక్కులు తీసుకరాగా నాశిరకంగా వుందనే పేరుతో 10 చెక్కులు వెనక్కి పంపించా రన్నారు. అదే గ్రామానికి చెందిన రామయ్య 4 చెక్కులు కొనగోలు కేంద్రానికి తీసుకురాగా 2 చెక్కులు తిప్పి పంపించా రన్నారు. ఫిరంగిపురం మండలం మేరికపూడికి చెందిన ముక్కంటి 55 చెక్కులు తీసుకురాగా నాశిరకంగా ఉందని తిరస్కరిచంటంతో మొత్తం తెచ్చిన ట్రాక్టర్ లోనే వెనక్కి తీసుకవెళ్ళారన్నారు. దీంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నార న్నారు. నాణ్యమైన పొగాకును కూడా సి గ్రేడ్ కింద పరిగణించి ధర కోసేస్తున్నారని రామారావు, అప్పారావు అన్నారు. అనేక వ్యవప్రయాసలకోర్చి, అధిక వడ్డీలకు అప్పుచేసి పంటపండిస్తే కొనగోలు కేంద్రాలలో తక్కువ ధర వేయడం, తిప్పి పంపడం సరికాదన్నారు. తెచ్చిన పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం 30వేల టన్నులు ఉత్పత్తికాగా ఇప్పటికి కేవలం 4వేల టన్నులు మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ఈ స్థితిని గమనించి ప్రైవేటు కంపెనీలు గ్రామాలలోనే తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నా రన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనగోలు చేయాలని కోరారు. జిల్లాలో పెదనంది పాడులో కొనగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో పొగాకు కొనుగోళ్ళ వేగం పెంచాలని లేనిచో ఆందోళనకు పూనుకుం టామని హెచ్చరించారు. కార్ర్యకమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వై.కృష్ణ, తదతరులు పాల్గొన్నారు.

కూలడానికి సిద్ధంగా చిన్నకొండ్రుపాడు చప్టా

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వాన వాకి కృంగిపోతూ... చిన్న కొండ్రుపాడు చప్టా కూలడానికి సిద్దంగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. ప్రత్తిపాడు - చిన్న కొండ్రుపాడు గ్రామానికి రాక పోకల మధ్య ఉన్న బ్రిడ్జి గతంలో బారి వర్షాలు కురిసినపుడు వాగు పొంగడంతో రాకపోకలు కూడా ఆగిపోయేవని, అలాగే రావిపాటివారిపాలెంలో ఉన్న పిల్లలు విద్యాభ్యాసం కోసం చిన్నకొండ్రుపాడు జిల్లా పరిషత్ పాఠశాల లో చదువుకుంటూ ఉంటారు పెద్ద వర్షం పడినపుడు వాగు పొంగి చప్టాపై కూడా వర్షపు నీరు పొంగేది అలాంటపుడు పిల్లలు బడి కూడా మానేసేవారు. అలాగే ఇదే మార్గం గుండా నేషనల్ హైవే కూడా కలుపుతుంది మరియు చిన్న కొండ్రుపాడు గ్రామం లో ఎక్కువ కంపెనీలు హాస్పటల్ లు ఎక్కువగా ఉండటం చేత ప్రజలు కూడా ఇదే మార్గం గుండా ప్రయాణం చేయవలసి వస్తుంది వర్షాలకు దెబ్బతిన్న చప్టాపై ఒకసారి ఇదే దారి లో ఉన్న మౌళి టెక్స్టైల్ వారు మైనర్ రిపేర్ చేశారు.మరల వర్షానికి వరద వచ్చి మరల చప్టా దెబ్బతిని కుంగుతుంది .అసలే రోడ్డు వేయక పోవడం చేత వాహనదారులు ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు వర్షాకాం వర్షాలకు చప్టా కులుతుండో అని ఇది కూలిపోతే చిన్న కొండ్రుపాడుకి ప్రత్తిపాడు మండల నికి రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందని అంతే కాకుండా ప్రవేట్ పాఠశాల వెళ్ళే విద్యార్థులకు బస్సులు దాదాపు రోజుకు ఒక పది బస్సులు ఇదే చప్టాపై ప్రయాణిస్తాయి జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా దెబ్బతిన్న చప్టాను తీసివేసి కొత్త నిర్మాణం చేపట్టాలని ప్రజలు ,వాహనదారులు వేడుకుంటున్నారు.



నెల క్రితం కురిసిన వర్షానికి కృగిన చప్టా

స్మార్ట్ మీటర్ల పేరుతో బాదుడే బాదుడు

ప్రజాశక్తి - తాడేపల్లి

రాష్ట్రంలో అదానీ కంపెనీ విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ ఛార్జీల బాదుడు ప్రారంభమైందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్‌లకు ఊడిగం చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ విధానాన్ని తిప్పి కొట్టేందుకు ప్రజా ప్రతిఘటనోద్యమం ఒకటే పరిష్కారమన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న ఆదాన్ని సిబ్బందికి ప్రజల నుండి తిరస్కారం ఎదురవుతుందని చెప్పారు. కొన్నిచోట్ల స్మార్ట్ మీటర్లను గుంజుకొని పగలగొడు తున్నారని తెలిపారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఇప్పటికే అన్ని జిల్లాలో పెడుతున్న ప్రాంతాల్లో కాలనీ వాసులు ఆదానీ కంపెనీ సిబ్బంది స్మార్ట్ మీటర్ బిగింపుని తిరస్కరిస్తున్నారు. సిబ్బంది వద్ద ఉన్న స్మార్ట్ మీటర్‌ని గుంజుకొని పగులగొడుతున్నారు. జిల్లాలో రైతాంగం కూడా విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగింపుని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్లు వల్ల ప్రజలకు జరిగే నష్టాలు గురించి దళితులను చైతన్య పరచాలన్నారు. ఇప్పటివరకు వాడుకున్న యూనిట్లు ప్రకారం విద్యుత్ చార్జీలు చెల్లించడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు భిన్నంగా రాబోయే రోజుల్లో స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల ప్రీపెయిడ్ సెల్ ఫోన్ రీఛార్జ్ వలే విద్యుత్ బిల్లులు ముందుగానే చెల్లించవలసి ఉంటుందని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లు చార్జీలు కూడా సింగిల్ ఫేస్ 9 వేలు, త్రీ ఫేస్ 18 వేలు వినియోగ దారుడే 93 వాయిదాల పద్ధతిలో ప్రతినెలా చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. అధిక వినియోగం సమయాలలో చార్జి కూడా అధికంగా పడే అవకాశం ఉందని చెప్పారు. గృహ వినియోగదారుడు అనుమతి లేకుండా స్మార్ట్ మీటర్ బిగించకూడదని చెప్పారు. వీటి ఏర్పాటును వినియోగదారులు తిరస్కరించాల్సిన అవసరం ఉందని దళిత ప్రజానీకానికి పిలుపునిచ్చారు. లేదంటే ప్రజలపై పెను భారాలు పడనున్నాయని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో విద్యుత్ వినియోగం అత్యంత ఖరీదైన వస్తువుగా మారనుందని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో నాయకులు బి. వెంకటేశ్వర్లు, జె.నవీన్ ప్రకాష్, వై.బర్నబాస్, రైతు, కార్మిక సంఘం నాయకులు డి.వి.భాస్కర్‌రెడ్డి, ఎన్.దుర్గా రావు, కె.బాబురావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్రమాల్యాద్రి

రేపు సదస్సు

13వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని దాసరి భవన్‌లో ప్రజాసంఘాల ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు వద్దు - ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు పేరుతో సదస్సు నిర్వహిస్తున్నట్లు మాల్యాద్రి తెలిపారు.